


# తొలివార్త

తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A0357

ప్రజా గళం మా కలం.....

www.tolivaartha.com

www.epaper.tolivaartha.com



**రిపోర్టర్లు కావలెను...**

తొలివార్త తెలుగు దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్చార్జిలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. అనుభవం కలవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించవలసిన నెంబరు : 90108 80040



ప్రచురణ : రంగారెడ్డి ఎడిటర్ : లింగాల నరేందర్ గౌడ్ సంపుటి : 02 సంచిక : 003 వెల : 4 పేజీలు : 08 ఆదివారం 10 - 05 - 2026

Published From : Rangareddy , Circulated at : Hyderabad, Medchal, Malkajgiri, Suryapet, Nalgonda, Jangaon Khammam, Mahaboobnagar, Narayanpet, Warangal , Mancherial


# భవిష్యత్‌లో మరిన్ని కొత్త సవాళ్లు ఎదుర్కోవాలి

- ట్రాఫిక్ నియంత్రణకు కేవలం రోడ్ల విస్తరణే సరిపోదు
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఆధునీకరణ, పట్టణీకరణతో భవిష్యత్‌లో మరిన్ని కొత్త సవాళ్లు ఎదుర్కోవాలి
- పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి
- హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని ప్రకటన
- రాష్ట్రాన్ని 3భాగాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని వెల్లడి



**తొలివార్త, హైదరాబాద్, మే 09 :**
పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులు అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న సీఎం ఆధునీకరణ, పట్టణీకరణతో భవిష్యత్‌లో మరిన్ని కొత్త సవాళ్లు ఎదుర్కోవాలని తెలిపారు. హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని, సిగ్నల్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దే ప్రణాళికలతో ముందుకెళ్తున్నామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు కేవలం రోడ్ల విస్తరణ మాత్రమే సరిపోదని మల్టీ ట్రాన్స్‌పోర్టు సిస్టమ్‌ను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. పార్కింగ్ ఇబ్బందులు అధిగమించేందుకు మల్టీ లెవెల్ పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నామని సీఎం - మిగతా 2 లో

# భారీగా హెచ్చతగ్గులున్న ధరలను క్రమబద్ధీకరించాలి



- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- భూముల ధరల సవరణ, రిజిస్ట్రేషన్ కార్యాలయాల పనివేళలపై మంత్రి పొంగులేటి ఆదేశం
- పని వేళలను సవరించాలన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచన

**తొలివార్త, హైదరాబాద్, మే 09 :**
తెలంగాణలో భూముల ధరలను సవరించాలని నిర్ణయించినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో వాస్తవ ధరలతో పోలిస్తే భారీగా హెచ్చుతగ్గులున్న - మిగతా 2 లో




## నాసిక్ టీసీఎస్ వ్యవహారం వెనుక ఒవైసీ ఉన్నారు!

- గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్
- టీసీఎస్ కేసు ఒక భారీ కుట్ర అన్న రాజాసింగ్
- ఉగ్రమూలాలు ఉన్న అంశాల్లో ఎవరినీ వదిలిపెట్టకూడదని వ్యాఖ్య
- ఒవైసీతో దోస్తీ కొనసాగిస్తే రేవంత్ కెరీర్‌కు ముప్పు తప్పదని హెచ్చరిక

# థాయ్‌లాండ్ గబ్బిలాల్లో కొత్త కరోనావైరస్

- ఈ వైరస్ మానవులకు సోకే ప్రమాదం ఉందని పరిశోధనలో వెల్లడి
- థాయ్‌లాండ్ గబ్బిలాల్లో కొత్త కరోనావైరస్‌ను గుర్తించిన శాస్త్రవేత్తలు
- ఈ వైరస్ కోవిడ్-19కు చెందిన సార్బెకోవైరస్ కుటుంబానికి చెందినది
- కోవిడ్-19 లాగే మానవ కణాల్లోకి ప్రవేశించే సామర్థ్యం దీనికి ఉంది
- ప్రస్తుతానికి మానవుల్లో ఎలాంటి కేసులు లేవని, ఆందోళన వద్దని సూచన




## ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేస్తున్నప్పుడు

# బీసీలను ఎందుకు విస్మరిస్తున్నారు



- తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత వి. హనుమంతరావు
- బీసీ కులగణన కోసం నిరాహారదీక్షకు కూర్చున్న వీహెచ్
- జనగణలో బీసీల కోసం ఒక కాలమ్ చేర్చాలని డిమాండ్
- మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీలకు సబ్ కోటా కేటాయించకపోవడాన్ని తప్పుబట్టిన వీహెచ్

**తొలివార్త, హైదరాబాద్, మే 09 :**
తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత వి. హనుమంతరావు బీసీ కులగణన డిమాండ్‌తో చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ రేపటి తెలంగాణ పర్యటనను లక్ష్యంగా చేసుకుని వీహెచ్ ఈ దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం చేపట్టే జనగణనలో బీసీల కోసం ప్రత్యేకంగా ఒక కాలమ్‌ను చేర్చాలని, వారి జనాభా ప్రాతిపదికన న్యాయం చేయాలని వీహెచ్ డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేస్తున్నప్పుడు, బీసీలను ఎందుకు విస్మరిస్తున్నారని ఆయన కేంద్రాన్ని ప్రశ్నించారు. బీసీలకు కూడా ఉద్యోగ, విద్యా రంగాల్లో సరైన వాటా దక్కాలని స్పష్టం చేశారు. బీసీల కులగణనపై స్పష్టమైన నిర్ణయం తీసుకున్న తర్వాతే ప్రధాని మోదీ తెలంగాణలో అడుగుపెట్టాలని ఆయన అల్టిమేటం ఇచ్చారు. మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీలకు సబ్-కోటా కేటాయించకపోవడాన్ని ఆయన తప్పుబట్టారు. తెలంగాణకు చెందిన బీజేపీ - మిగతా 2 లో

# పవన్ కల్యాణ్‌తో సినిమా తీయాలనేది నా కోరిక



- మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి
- పవన్ గ్రీన్ సిగ్నల్ ఇస్తే ఆయనతో భారీ చిత్రాన్ని నిర్మిస్తానన్న బాలినేని
- తప్పిదాలను ప్రశ్నించినందుకు వైసీపీలో ఇబ్బందులు ఎదుర్కొన్నానని వెల్లడి
- తనకు పదవుల మీద ఆశ లేదని పవన్‌కు చెప్పానన్న బాలినేని

**తొలివార్త, అమరావతి, మే 09 :**
జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో ఒక సినిమా నిర్మించాలనేది తన చిరకాల కోరిక అని మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి తెలిపారు. పవన్ - మిగతా 2 లో




# శ్రీశైలం దేవస్థానం పేరుతో నకిలీ వెబ్‌సైట్

- సైబర్ వలలో ఢిల్లీ భక్తులు
- నకిలీ వెబ్‌సైట్‌తో 27 మంది భక్తులకు టోకరా
- 9 ఏసీ గదుల కోసం ఆన్‌లైన్‌లో రూ.15 వేలు చెల్లింపు
- తీరా శ్రీశైలం చేరుకున్నాక ఖంగుతిన్న వైనం
- స్పందించిన ఈవో శ్రీనివాసరావు




## ముంబైలో అనిల్ అంబానీ కార్యాలయాల్లో సీబీఐ సోదాలు

- ముంబైలోని అనిల్‌కు సంబంధించిన 17 ప్రాంగణాల్లో సోదాలు
- కంపెనీ డైరెక్టర్ల నివాసాలు, మధ్యవర్తిత్వం వహించిన సంస్థల కార్యాలయాల్లో సోదాలు
- ఒకే చిరునామా నుంచి పలు మధ్యవర్తి కంపెనీలు పనిచేసినట్లు గుర్తించిన సీబీఐ

## బంగాళాఖాతంలో వాయుగుండం

# ఏపీకి 'అల్పపీడన' ముప్పు

- శ్రీలంకకు దక్షిణంగా ఉపరితల ఆవర్తనం
- ఈ నెల 12 లేదా 13వ తేదీల్లో అల్పపీడనం ఏర్పడే ఛాన్స్
- అది కాస్తా వాయుగుండంగా మారే అవకాశం ఉందన్న స్కైమెట్ సంస్థ

**తొలివార్త, అమరావతి, మే 09 :**
వేసవి ఎండలతో అల్లాడుతున్న ప్రజలకు వాతావరణ శాఖ కీలక అప్‌డేట్ ఇచ్చింది. బంగాళాఖాతంలో వాతావరణం వేగంగా మారుతోంది. సముద్రంలో కదలికలు మొదలయ్యాయి. శ్రీలంకకు దక్షిణ భాగంలో శుక్రవారం ఓ ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. దీని ప్రభావంతో రానున్న రోజుల్లో నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుంది. ఈ అల్పపీడనం - మిగతా 2 లో



## రబీలో రూ.4,410 కోట్ల

# ధాన్యం కొనుగోలు

- పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్
- 24 గంటల్లోనే 94% నిధులు
- ధాన్యం కొనుగోలులో కొత్త రికార్డు
- ఎన్టీఆర్ జిల్లాలో 140% అదనపు ధాన్యం సేకరణ
- మరో 30 వేల టన్నుల కోటా
- రాష్ట్ర రైతుల ఇబ్బందులను గుర్తించి కేంద్రం పెద్ద మనసు చాటుకుంది
- రాష్ట్రంలోని రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని బాయిల్డ్ రైస్ కొనుగోలుకు మోదీ ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది



**తొలివార్త, అమరావతి, మే 09 :**
రాష్ట్ర రైతుల ఇబ్బందులను గుర్తించి కేంద్రం పెద్ద మనసు చాటుకుంది. 8 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ సేకరణకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో రైతన్నలకు ఊరట లభించింది. రబీలో రూ.4,410 కోట్ల ధాన్యం కొని 24 గంటల్లోనే 94% నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయడం చారిత్రాత్మక రికార్డు అని పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రాష్ట్రంలోని రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని బాయిల్డ్ రైస్ కొనుగోలు చేయాలని కేంద్రాన్ని కోరగా, ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రాష్ట్రం నుంచి 8 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ సేకరించేందుకు కేంద్రం ఆమోదం తెలిపిందని వెల్లడిస్తూ కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు - మిగతా 2 లో

# సంపాదకీయం

## అలల కింద అదృశ్య యుద్ధం

ఇంటర్నెట్ ద్వారా మనం రోజూ చేసే ప్రతి ఆన్‌లైన్ చెల్లింపు, ప్రతి వీడియో కాల్, ప్రతి ఈమెయిల్... ఇవన్నీ ఎలా వీలవుతున్నాయో ఎప్పుడైనా ఆలోచించారా? సమాధానం ఆకాశంలో లేదు. మన పాదాల కింద కూడా లేదు. సముద్రం అడుగున ఉంది. ప్రపంచ ఖండాలను కలిపే గాజు తంతుల అదృశ్య వలయం ఒకటి అక్కడ పనిచేస్తోంది. ఆ తంతులే నేడు యుద్ధం నేపథ్యంలో పెనుముప్పులో పడ్డాయి.ఆప్టికల్ ఫైబర్ కేబుళ్లు అనే గాజు తంతుల ద్వారా డేటా కాంతి వేగంతో ప్రయాణిస్తుంది. కానీ ఈ కేబుళ్లు సముద్రం అడుగున, కొన్ని చోట్ల ఎనిమిది వేల మీటర్ల లోతున, బహిరంగంగా పడి ఉన్నాయి. అదే వాటి బలమూ, అదే వాటి బలహీనత కూడా.ప్రపంచవ్యాప్తంగా ఆరు వందలకు పైగా ఇలాంటి సముద్రగర్భ కేబుల్ వ్యవస్థలు పద్నాలుగు లక్షల కిలోమీటర్ల మేర పరుచుకుని ఉన్నాయి. అంతర్జాతీయ ఇంటర్నెట్ ట్రాఫిక్‌లో తొంభై ఐదు శాతం వీటి గుండానే ప్రవహిస్తోంది. బ్యాంకింగ్ లావాదేవీలు, స్టాక్ మార్కెట్ ఆర్డర్లు, ప్రభుత్వ సందేశాలు, రక్షణ సమాచారం... అన్నీ ఈ తంతులపైనే ఆధారపడి ఉన్నాయి. ఉపగ్రహాల వాటా అయిదు శాతం కూడా దాటదు. లోతైన సముద్రంలో ఒక కేబుల్ తెగితే, దాన్ని వెతికి పట్టుకోవడానికే వారాలు పడుతుంది. మరమ్మతు చేసే ప్రత్యేక నౌకలు ప్రపంచంలో వేళ్లపై లెక్కపెట్టగలిగినన్ని మాత్రమే ఉన్నాయి. ఇంత పెళుసుదైన మౌలిక వ్యవస్థపై మన మొత్తం ఆర్థిక వ్యవస్థ నిలబడి ఉందని ఊహిస్తే గుండె ఝల్లుమంటుంది.ఇరాన్‌ను అరేబియా ద్వీపకల్పం నుంచి వేరు చేసే హోర్ముజ్ జలసంధి కేవలం ముప్పై మూడు కిలోమీటర్ల వెడల్పు మాత్రమే ఉన్న ఓ ఇరుకైన నీటిమార్గం. ఒకప్పుడు చమురు రవాణాకు చోక్ పాయింట్‌గా ఉండేది. ఇప్పుడు అది డేటా చోక్ పాయింట్ కూడా అయింది. దక్షిణాసియా, ఆగ్నేయాసియా, మధ్యప్రాచ్యం, యూరప్, తూర్పు ఆఫ్రికాలను కలిపే అనేక సముద్రగర్భ కేబుళ్లు ఈ సందు గుండానో, దాని పక్క నుంచో వెళ్లక తప్పదు. ఇప్పుడు ఇరాన్, ఇజ్రాయెల్, అమెరికా మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు, అంతర్జాతీయ ఆంక్షలు, సైనిక ఒత్తిళ్ల నేపథ్యంలో ఆ జలసంధి కింద పడి ఉన్న కేబుళ్లు పెద్ద టార్గెట్‌గా మారాయి. 2024 మొదట్లో ఎర్ర సముద్రంలో హౌతీ దళాలతో సంబంధం ఉన్న దాడులు అనేక సముద్రగర్భ కేబుళ్లను దెబ్బ తీశాయి. దక్షిణాసియా, తూర్పు ఆఫ్రికాలో గంటల తరబడి ఇంటర్నెట్ స్తంభించిపోయింది. ఆ తర్వాత నవంబర్‌లో బాల్టిక్ సముద్రంలో ఫిన్‌లాండ్, జర్మనీ, స్వీడన్, లిథువేనియాలను కలిపే రెండు కేబుళ్లు అనుమానాస్పదంగా తెగిపోయాయి. నాటో మిత్రదేశాలు దీన్ని ఉద్దేశపూర్వక చర్యగా, బహుశా రాజ్యం మద్దతుతో జరిగిన దాడిగా అభివర్ణించాయి. హోర్ముజ్ ఇప్పుడు చమురు దారి మాత్రమే కాదు. డేటా దారి కూడా. అది మూసుకుపోతే ఆ ప్రాంతానికి అతీతంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలే కుదేలవుతాయి. ఇది భారత్‌కు సుదూర సమస్య కాదు. మన దేశ అంతర్జాతీయ ఇంటర్నెట్ కనెక్టివిటీలో దాదాపు పూర్తి భాగం సముద్రగర్భ కేబుళ్లపైనే ఆధారపడి ఉంది. మూడున్నర ట్రిలియన్ డాలర్లకు పైబడిన ఆర్థిక వ్యవస్థ, నూట నలభై కోట్ల జనాభా ఉన్న దేశానికి చెన్నై, ముంబై, కొచ్చి, తూత్తుకుడి వంటి కొద్దిపాటి తీర నగరాల్లో మాత్రమే కేబుల్ ల్యాండింగ్ స్టేషన్లు ఉన్నాయి. వేళ్లపై లెక్కపెట్టగలిగిన ఈ చిన్న సంఖ్య శత్రువులకు కూడా బాగా తెలిసిందే.యూరప్‌కు, మధ్యప్రాచ్యానికి, ఆఫ్రికాకు మన దేశం నుంచి వెళ్ళే అన్ని కేబుల్ మార్గాలూ అరేబియా సముద్రం గుండా, ఏడెన్ గల్ఫ్ గుండా.. హోర్ముజ్ జలసంధి సమీపం నుంచే వెళ్తాయి. అంటే అంతర్జాతీయంగా అత్యంత ఉద్రిక్త ప్రాంతాల పక్క నుంచే మన డిజిటల్ జీవనాడులు ప్రయాణిస్తున్నాయి. ఆ కారిడార్‌లో కాస్త ఆటంకం వచ్చినా చాలు, సామాన్యుడి వాట్సాప్ నుంచి స్టాక్ మార్కెట్ లావాదేవీల వరకు, ప్రభుత్వ డిజిటల్ సేవల నుంచి సైనిక సమాచారం వరకు అన్నీ ప్రభావితమవుతాయి. మనం అద్భుతమైన డిజిటల్ నిర్మాణాన్ని కట్టుకున్నాం. కానీ దాని పునాది మాత్రం వివాదాస్పద జలాల గుండా వెళ్లే ఫైబర్ ఆప్టిక్ కేబుళ్లపై ఉంది. అది ఎప్పుడూ లేనంత ప్రమాదంలో ఉంది. మరి, ఇప్పుడేం చేయాలి.ఈ ఉపగ్రహాలు సముద్రగర్భ కేబుళ్లకు పూర్తి ప్రత్యామ్నాయం కాలేవు, నిజమే. కానీ అత్యవసర సమయంలో ప్రభుత్వ సేవలు, రక్షణ సమాచారం, ఆర్థిక లావాదేవీలు ఆగిపోకుండా చూడటానికి అవి కీలకమైన బ్యాకప్‌గా పనిచేస్తాయి. ఈ సన్నద్ధత ముందుగానే చేసుకోవాలి, సంక్షోభం వచ్చిన తర్వాత కాదు. డిజిటల్ శక్తిగా ఎదగాలనుకునే భారతదేశం ఈ కొద్దిపాటి కేబుళ్ల మీద తన మొత్తం భవిష్యత్తును మోపి నిశ్చింతగా ఉండరాదు. వేరే మార్గాలు, ఉపగ్రహ ప్రత్యామ్నాయాలు, నిఘా వ్యవస్థలు, దౌత్యపరమైన ఒప్పందాలు అవసరం. ఇవన్నీ ఖరీదైనవే. కానీ మూడున్నర ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను నిమిషాల్లో స్తంభింపజేయగల ఒక డిజిటల్ బ్లాకౌట్ ఖర్చు ముందు ఇవి చాలా చిన్న ఖర్చే.

## పవన్ కల్యాణ్‌తో సినిమా తీయాలనేది నా కోరిక

**మొదటిపేజీ తరువాయి -** గ్రీన్ సిగ్నల్ ఇస్తే, ఆయన హీరోగా ఒక భారీ చిత్రాన్ని నిర్మించడానికి తాను సిద్ధంగా ఉన్నానని తన మనసులోని మాటను బయటపెట్టారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలను ప్రశ్నించినందుకే తాను ఆ పార్టీలో ఇబ్బందులు ఎదుర్కొన్నానని బాలినేని సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీలో ఉంటూనే తప్పులను ఎత్తిచూపడం వల్ల తన మంత్రి పదవిని కూడా కోల్పోవాల్సి వచ్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నించే గొంతుకకు జనసేన సరైన వేదిక అని భావించే తాను ఆ పార్టీలో చేరానని స్పష్టం చేశారు.జనసేనలో చేరే ముందే పవన్ కల్యాణ్‌కు తన ఉద్దేశాన్ని స్పష్టంగా చెప్పానని ఆయన తెలిపారు. తనకు ఎలాంటి పదవుల మీద ఆశ లేదని, కేవలం పార్టీ బలోపేతం కోసం ఒక సామాన్య కార్యకర్తలా పనిచేస్తానని పవన్‌కు హామీ ఇచ్చానని చెప్పారు.

## ముంబైలో అనిల్ అంబానీ కార్యాలయాల్లో సీబీఐ సోదాలు

**మొదటిపేజీ తరువాయి -** రిలయన్స్ అనిల్ ధీరూబాయ్ అంబానీ గ్రూప్ అధినేత అనిల్ అంబానీకి చెందిన కార్యాలయాల్లో సీబీఐ సోదాలు నిర్వహిస్తోంది. అనిల్ నేతృత్వంలోని రిలయన్స్ గ్రూప్ కంపెనీలైన రిలయన్స్ టెలికాం లిమిటెడ్, రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్, రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్‌లపై నమోదైన కేసులకు సంబంధించి ఈ సోదాలు జరిగినట్లు తెలుస్తోంది. బ్యాంకు మోసం కేసులో ముంబైలో అనిల్ అంబానీకి సంబంధించిన 17 ప్రాంగణాల్లో సోదాలు నిర్వహించినట్లు సీబీఐ తెలిపింది.కంపెనీల డైరెక్టర్ల నివాసాలు, మధ్యవర్తిత్వం వహించిన సంస్థల కార్యాలయాల్లో కూడా సోదాలు జరుపుతున్నట్లు సీబీఐ అధికారులు తెలిపారు. ఒకే చిరునామా నుంచి పలు మధ్యవర్తి కంపెనీలు పనిచేస్తున్నట్లు గుర్తించామని, దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొన్నారు. వేల కోట్ల రూపాయల మోసాలకు పాల్పడినట్లు ప్రభుత్వరంగ బ్యాంకులు, ఎల్ఐసీ ఇచ్చిన ఫిర్యాదుల ఆధారంగా అనిల్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ గ్రూప్‌పై ఏడు కేసులు నమోదయ్యాయి.

## ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేస్తున్నప్పుడు, బీసీలను ఎందుకు విస్మరిస్తున్నారు

**మొదటిపేజీ తరువాయి -** ఎంపీలు ఈ విషయంపై కేంద్రంపై ఒత్తిడి తేవాలని, లేనిపక్షంలో దేశవ్యాప్తంగా పర్యటించి బీజేపీ తీరును ఎండగడతానని ఆయన హెచ్చరించారు.

## భారీగా హెచ్చుతగ్గులున్న ధరలను క్రమబద్ధీకరించాలి

**మొదటిపేజీ తరువాయి -** భూముల ధరలను క్రమబద్ధీకరించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. అలాగే పనివేళలు సవరించాలని కూడా నిర్ణయించారు. రిజిస్ట్రేషన్లకు డిమాండ్ పెరిగిన నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధిక రద్దీ ఉన్న చంపాపేట, సరూర్ నగర్, వనస్థలిపురం, గండిపేట్, మహేశ్వరం, షాద్ నగర్, రంగారెడ్డి రూరల్, ఎల్బీనగర్, శేరిలింగంపల్లి, సంగారెడ్డి, ఘట్‌కేసర్, నల్గొండ, పటాన్‌చెరు, కుత్బుల్లాపూర్, ఫరూఖ్ నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉదయం తొమ్మిదిన్నర గంటల నుంచి సాయంత్రం ఆరున్నర గంటల వరకు పని వేళలను 12వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు చెప్పారు. ఈ 15 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవసరమైతే మరింత సమయాన్ని పెంచుతామని తెలిపారు.ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని స్లాట్ బుకింగ్‌ల సంఖ్యను కూడా పెంచాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇతర ప్రాంతాల్లో కూడా రిజిస్ట్రేషన్ల రద్దీ పెరిగిన సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలను గుర్తించి, అవసరానికి అనుగుణంగా అదనపు సమయాన్ని పెంచాలని సూచించారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ జరిగే తహసీల్దార్ కార్యాలయాలను సమన్వయం చేసుకోవాలని మంత్రి అన్నారు.

## నాసిక్ టీసీఎస్ వ్యవహారం వెనుక ఒవైసీ ఉన్నారు

**మొదటిపేజీ తరువాయి -** మహారాష్ట్రలోని నాసిక్ టీసీఎస్ కేసులో నిదాఖాన్ అరెస్ట్ తర్వాత, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ కేసును కేవలం ఒక వ్యక్తిగత నేరంగా కాకుండా, ఒక భారీ కుట్రగా ఆయన అభివర్ణించారు.నాసిక్ టీసీఎస్ కుట్ర వెనుక ఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీతో పాటు మాజీ ఎంపీ ఇంతియాజ్ జలీల్ హస్తం ఉందని రాజాసింగ్ సంచలన ఆరోపణ చేశారు. దేశ భద్రతకు ముప్పు కలిగించే ఇలాంటి ఉగ్రవాద మూలాలున్న అంశాల్లో ఎవరినీ వదిలిపెట్టకూడదని ఆయన అన్నారు. వీరిద్దరినీ వెంటనే అరెస్ట్ చేసి విచారించాలని మహారాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. దేశ భద్రత విషయంలో కఠినంగా వ్యవహరించాలని అన్నారు.ఒవైసీ సోదరులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దోస్తీని కొనసాగిస్తే, ఆయన రాజకీయ కెరీర్‌కు ముప్పు తప్పదని హెచ్చరించారు. గతంలో ఒవైసీలతో సన్నిహితంగా ఉన్న నాయకులు ఎలా నష్టపోయారో గుర్తుంచుకోవాలని సూచించారు.కేవలం ఇతర పార్టీలకే కాకుండా, బీజేపీ నేతలకు కూడా ఆయన ఒక స్పష్టమైన విజ్ఞప్తి చేశారు. ఎవరైనా బీజేపీ నేతలు ఒవైసీని రహస్యంగా కలిస్తే అది పార్టీ సిద్ధాంతాలకు విరుద్ధమని, అలాంటి పనులకు దూరంగా ఉండాలని ఆయన కోరారు.

# రబీలో రూ.4,410 కోట్ల ధాన్యం కొనుగోలు




**మొదటిపేజీ తరువాయి -** తెలిపారు.24 గంటల్లో 94% చెల్లింపులు: శుక్రవారం విజయవాడ రామవరప్పాడులోని రైతు భరోసా కేంద్రం, మిల్లులను మంత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఎండీ ఎస్. ఢిల్లీరావుతో కలిసి ధాన్యం కొనుగోలు తీరుతెన్నులపై సమీక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రబీ సీజన్‌లో ఇప్పటివరకు రూ.4,410 కోట్ల విలువైన ధాన్యాన్ని సేకరించామని చెప్పారు. అందులో 94 శాతం నిధులను కేవలం 24 గంటల వ్యవధిలోనే నేరుగా రైతుల ఖాతాల్లోకి జమ చేశామని పేర్కొన్నారు. ఇది చారిత్రాత్మక రికార్డు అని, గత ప్రభుత్వాల హయాంలో నెలల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు.రాష్ట్రంలో రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు చేపట్టిందని, ధాన్యం కొనుగోలు ప్రక్రియలో గతంలో ఎన్నడూ లేని విధంగా పారదర్శకత, వేగాన్ని తీసుకొచ్చామని మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ పౌరసరఫరాల శాఖ, జిల్లా యంత్రాంగం, కార్పొరేషన్ సమన్వయంతో ముందుకు సాగుతున్నామన్నారు. ఈ ఖరీఫ్, రబీ సీజన్లలో కలిపి సుమారు 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందని తెలిపారు.'ఉమ్మడి కృష్ణా జిల్లాలో ధాన్యం సేకరణ, కొనుగోలు, చెల్లింపుల గురించి రైతులతో నేరుగా మాట్లాడి ఆరా తీశాం. ఎన్టీఆర్ జిల్లాలో ధాన్యం సేకరణ గణనీయంగా పెరిగింది. గత ఏడాది కేవలం 30 వేల మెట్రిక్ టన్నులు సేకరించగా, ఈ ఏడాది ఇప్పటికే 80 వేల మెట్రిక్ టన్నులు సేకరించాం. ఇది గతేడాదితో పోలిస్తే 130-140 శాతం అదనం. అంచనాల కంటే దిగుబడి ఎక్కువగా ఉన్నందున జిల్లా యంత్రాంగం విజ్ఞప్తి మేరకు ఎన్టీఆర్ జిల్లాకు అదనంగా మరో 30 వేల మెట్రిక్ టన్నుల కోటాను కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నాం. ఈ రబీలో జిల్లా నుంచి మొత్తం లక్షా 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించబోతున్నాం.రైతుల కోరిక మేరకు ఇతర జిల్లాల మిల్లర్లు వచ్చి ధాన్యం సేకరించే అంశంపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని మంత్రి చెప్పారు. ప్రస్తుతం ఉమ్మడి కృష్ణా జిల్లా వ్యాప్తంగా మిల్లర్లకు అనుమతి ఉందని, అవసరమైతే పొరుగు జిల్లాల మిల్లర్లకు కూడా వెసులుబాటు కల్పించేలా సోమవారం జరిగే ఉన్నత స్థాయి సమావేశంలో నిర్ణయం తీసుకుంటామన్నారు. లారీలు, గోనె సంచుల నాణ్యత వంటి చిన్న చిన్న స్థానిక సమస్యలను సిబ్బంది ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారని, రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

# బంగాళాఖాతంలో వాయుగుండం ఏపీకి 'అల్పపీడన' ముప్పు

**మొదటిపేజీ తరువాయి -** క్రమంగా బలపడి వాయుగుండంగా మారే అవకాశం ఉందని వాతావరణ సంస్థ 'స్కైమెట్' అంచనా వేసింది. దీని కారణంగా రాష్ట్రవ్యాప్తంగా వాతావరణంలో భారీ మార్పులు చోటు చేసుకోనున్నట్లు తెలిపింది. ఓ వైపు ఎండలు మండుతుండగానే, మరోవైపు రానున్న మూడు నాలుగు రోజుల పాటు పలు జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఉంది.ప్రస్తుతం బంగాళాఖాతంలో పరిస్థితులు అస్థిరంగా ఉన్నాయి. శుక్రవారం నాటికి శ్రీలంకకు దక్షిణ భాగంలో ఒక ఉపరితల ఆవర్తనం ఆవరించింది. ఇది క్రమంగా బలపడుతోంది. దీని ప్రభావంతో సముద్రంలో మార్పులు వేగవంతం అయ్యాయి. ఈ నెల (మే) 12 లేదా 13వ తేదీ నాటికి భూమధ్య రేఖను ఆనుకుని నైరుతి బంగాళాఖాతంలో ఒక అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. ప్రముఖ వాతావరణ పరిశోధనా సంస్థ 'స్కైమెట్' ఈ మేరకు కీలక ప్రకటన చేసింది. ఈ అల్పపీడనం అక్కడితో ఆగిపోదు. అది మరింతగా బలపడి తీవ్రమైన వాయుగుండంగా మారనుందని స్కైమెట్ అంచనా వేసింది. ఈ వాయుగుండం ఏ దిశగా పయనిస్తుంది? ఎక్కడ తీరం దాటుతుంది? అన్న వివరాలపై మరో మూడు రోజుల్లో పూర్తి స్పష్టత రానుంది.సముద్రంలో అల్పపీడనం ముప్పు ఒకవైపు ఉంటే ద్రోణి ప్రభావం మరోవైపు రాష్ట్రాన్ని కలవరపెడుతోంది. కొమొరిన్ ప్రాంతం నుంచి కర్ణాటక, రాయలసీమ, తమిళనాడు రాష్ట్రాల మీదుగా మధ్యప్రదేశ్ వరకు ఒక ద్రోణి విస్తరించి ఉంది. సముద్ర మట్టానికి సుమారు 0.9 మీటర్ల ఎత్తులో ఈ ద్రోణి స్థిరంగా కొనసాగుతోంది. ఈ ద్రోణి ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో వాతావరణం ఒక్కసారిగా చల్లబడనుంది. వచ్చే మంగళవారం వరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఆకాశం మేఘావృతమై ఉంటుందని అధికారులు తెలిపారు. కేవలం మేఘాలే కాదు, పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన భారీ వర్షాలు పడే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరిక జారీ చేసింది.గత కొద్ది రోజులుగా వర్షాలు పడుతున్నప్పటికీ, ఎండల తీవ్రత మాత్రం తగ్గలేదు. శుక్రవారం పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. వైఎస్ఆర్ కడప జిల్లాలో అత్యధికంగా 40.8 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. జనం ఉక్కపోతతో అల్లాడిపోయారు. నంద్యాల జిల్లా పాణ్యం ప్రాంతంలో 40.7 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డ్ అయింది. అలాగే, పోలవరం జిల్లా పరిధిలోని వీఆర్‌పురంలో 40.6 డిగ్రీల మేర ఎండలు దంచికొట్టాయని అధికారులు వెల్లడించారు.ఓవైపు ఎండలు మండుతుంటే ద్రోణి ప్రభావంతో మరికొన్ని జిల్లాల్లో వానలు కురిశాయి. శుక్రవారం రాష్ట్రంలో నమోదైన వర్షపాతం వివరాలు ఇలా ఉన్నాయి. అనకాపల్లి జిల్లాలోని నర్సీపట్నంలో అత్యధికంగా 16.2 మిల్లీమీటర్ల (మి.మీ) వర్షపాతం నమోదైంది. పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో 12 మి.మీ వర్షం కురిసింది. పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడులో కూడా 12 మి.మీ వర్షపాతం రికార్డ్ అయింది. ఉప్పుమాగులూరు ప్రాంతంలో 10.5 మి.మీ మేర వర్షం కురిసిందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు.వారాంతంలో పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. శని, ఆదివారాల్లో అల్లూరి సీతారామరాజు జిల్లా, పోలవరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఉంది.

# శ్రీశైలం దేవస్థానం పేరుతో నకిలీ వెబ్‌సైట్

**మొదటిపేజీ తరువాయి -** శ్రీశైలం మల్లికార్జున స్వామి దర్శనానికి వచ్చే భక్తులే లక్ష్యంగా సైబర్ నేరగాళ్లు మరోసారి రెచ్చిపోయారు. దేవస్థానం పేరుతో నకిలీ వెబ్‌సైట్లను సృష్టించి యాత్రికుల జేబులకు చిల్లులు పెడుతున్నారు. తాజాగా ఢిల్లీకి చెందిన 27 మంది భక్తులు గదుల బుకింగ్ పేరుతో మోసపోయారు. వేల కిలోమీటర్లు ప్రయాణించి వచ్చి రోడ్డున పడ్డ ఆ యాత్రికుల కష్టాన్ని చూసి శ్రీశైల దేవస్థానం ఈవో ఎం. శ్రీనివాసరావు చలించిపోయారు. వారికి అండగా నిలిచి, ఉచిత వసతి కల్పించి ఆపద్బాంధవుడిలా మారారు. ఈ ఆన్‌లైన్ మోసం, దేవస్థానం అధికారుల మానవత్వానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.ఢిల్లీకి చెందిన ఆనంద్ కుమార్ అనే భక్తుడు తన కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకోవాలని ప్లాన్ చేసుకున్నారు. సైబర్ నేరగాళ్లు శ్రీశైలం 'మల్లికార్జున సదన్' పేరుతో సేమ్ టూ సేమ్ నిజమైన దానిలా కనిపించే ఒక ఫేక్ వెబ్‌సైట్‌ను సృష్టించారు. ఆనంద్ కుమార్ పొరపాటున ఆ నకిలీ వెబ్‌సైట్‌లోకి లాగిన్ అయ్యారు. తమ బృందంలోని 27 మందికి సరిపడా మొత్తం 9 ఏసీ గదులను అందులో బుక్ చేశారు. ఆ గదుల కోసం రూ. 15,000 నగదును పేటీఎం ద్వారా సైబర్ నేరగాళ్ల అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్ చేశారు.గదులు బుక్ అయిపోయాయి కదా అన్న ధీమాతో ఆనంద్ కుమార్ బృందం ప్రయాణం ప్రారంభించింది. ఢిల్లీ నుంచి ఈ 27 మంది ముందుగా హైదరాబాద్ చేరుకున్నారు. అక్కడినుంచి ఒక టూరిస్ట్ బస్సు మాట్లాడుకుని శుక్రవారం శ్రీశైలం మహా క్షేత్రానికి చేరుకున్నారు. నేరుగా దేవస్థానానికి చెందిన మల్లికార్జున సదన్‌లోకి వెళ్లారు. రిసెప్షన్ కౌంటర్ దగ్గరకు వెళ్లి, ఆన్‌లైన్‌లో గదులు బుక్ చేసుకున్న రసీదును సిబ్బందికి చూపించారు. ఆ రసీదును పరిశీలించిన సిబ్బంది, అది నకిలీదని చెప్పారు. దీంతో ఢిల్లీ యాత్రికులు ఒక్కసారిగా ఖంగుతిన్నారు. తాము సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయామని గ్రహించి లబోదిబోమన్నారు.చిన్నపిల్లలు, వృద్ధులతో వచ్చిన ఆ ఢిల్లీ యాత్రికులు గదులు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ పరిస్థితిపై 'ఈటీవీ'లో వార్త ప్రసారం అయింది. వెంటనే శ్రీశైల దేవస్థానం ఈవో ఎం. శ్రీనివాసరావు ఈ ఘటనపై స్పందించారు. మోసపోయిన 27 మంది భక్తులకు స్వయంగా అండగా నిలిచారు. వారికి దేవస్థానం తరఫున వెంటనే ఒక ఉచిత కాటేజీని కేటాయించారు. అంతేకాకుండా వారందరికీ ఉచితంగా భోజనం పెట్టి, స్వామివారి క్యూలైన్లలో ఉచిత దర్శనం ఏర్పాట్లు కూడా చేశారు. ఈ తరహా ఆన్‌లైన్ మోసాలకు అడ్డుకట్ట వేయాలని దేవస్థానం నిర్ణయించింది. బాధిత భక్తుడు ఆనంద్ కుమార్ నుంచి దేవస్థానం పీఆర్వో ఒక లిఖితపూర్వక ఫిర్యాదును తీసుకున్నారు. ఈ నకిలీ వెబ్‌సైట్ సృష్టించిన సైబర్ నేరగాళ్లపై పోలీసులకు ఫిర్యాదు చేసి, కేసు నమోదు చేయనున్నట్లు ఈవో శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఏ పరిచయం లేని రాష్ట్రంలో తాము మోసపోయి రోడ్డున పడితే, తమకు ఉచిత వసతి, దర్శనం, భోజనం కల్పించిన ఈవో శ్రీనివాసరావుకు ఢిల్లీ యాత్రికులు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. దేవస్థానం సిబ్బంది సేవలను కొనియాడారు. భక్తులు ఎవరూ గూగుల్‌లో కనిపించే అనధికారిక నంబర్లు, నకిలీ వెబ్‌సైట్లను నమ్మి డబ్బులు చెల్లించవద్దని, కేవలం దేవస్థానం అధికారిక వెబ్‌సైట్ ద్వారానే గదులు, ఆర్జిత సేవలు బుక్ చేసుకోవాలని అధికారులు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# థాయ్‌లాండ్ గబ్బిలాల్లో కొత్త కరోనావైరస్

**మొదటిపేజీ తరువాయి -** థాయ్‌లాండ్ శాస్త్రవేత్తలు గబ్బిలాల్లో ఓ కొత్త రకం కరోనావైరస్‌ను గుర్తించారు. ఇది భవిష్యత్తులో మానవులకు సోకే ప్రమాదం ఉందని వారి పరిశోధనలో తేలింది. యూనివర్సిటీ ఆఫ్ టోక్యోతో సహా పలు అంతర్జాతీయ సంస్థల భాగస్వామ్యంతో జరిగిన ఈ కీలక అధ్యయనం, ప్రముఖ సైన్స్ జర్నల్ 'సెల్'లో ప్రచురితమైంది.ఈ కొత్త వైరస్... కోవిడ్-19 మహమ్మారికి కారణమైన SARSCoV-2, గతంలో విజృంభించిన SARSCoV-1 వైరస్‌ల కుటుంబమైన 'సార్బెకోవైరస్'కు చెందినది. ఇది మానవ కణాల్లో ఉండే ACE2 రిసెప్టర్లకు అతుక్కునే సామర్థ్యాన్ని కలిగి ఉందని పరిశోధకులు కనుగొన్నారు. SARSCoV-2 కూడా ఇదే మార్గం ద్వారా మానవ శరీరంలోకి ప్రవేశిస్తుంది. ఈ లక్షణం వల్లే దీనిపై ఆందోళన వ్యక్తమవుతోంది.అయితే, ఇప్పటివరకు ఈ వైరస్ మానవులకు సోకినట్లు ఎక్కడా ఆధారాలు లేవని శాస్త్రవేత్తలు స్పష్టం చేశారు. ఇది కేవలం శాస్త్రీయంగా గుర్తించిన ఒక సంభావ్య ముప్పు మాత్రమేనని, ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు. జంతువుల నుంచి మానవులకు వైరస్‌లు వ్యాపించే (జూనోటిక్) ప్రమాదాలను ముందుగానే పసిగట్టేందుకే ఈ పరిశోధనలు చేస్తున్నట్లు వివరించారు.

**నిఘా ఎందుకు అవసరం?**

గబ్బిలాలు అనేక రకాల వైరస్‌లకు సహజ ఆశ్రయాలుగా ఉంటాయి. వాటిపై నిరంతరం నిఘా పెట్టడం ద్వారా కొత్త ఆరోగ్య ముప్పులను ముందుగానే గుర్తించవచ్చని నిపుణులు చెబుతున్నారు. కోవిడ్-19 మహమ్మారి తర్వాత వన్యప్రాణుల్లోని వైరస్‌లపై ప్రపంచవ్యాప్తంగా పర్యవేక్షణ పెరిగింది. భవిష్యత్ మహమ్మారులను నివారించడానికి ఇలాంటి ముందస్తు హెచ్చరికలు, అంతర్జాతీయ శాస్త్రీయ సహకారం ఎంతో కీలకమని ఈ అధ్యయనం గుర్తుచేస్తోంది.

# భవిష్యత్‌లో మరిన్ని కొత్త సవాళ్లు ఎదుర్కోవాలి



**మొదటిపేజీ తరువాయి -** వెల్లడించారు.తెలంగాణ రాష్ట్రాన్ని 3 భాగాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని రేవంత్ రెడ్డి వెల్లడించారు. అండర్ పాస్, సర్ఫేస్, ఎలివేటెడ్ అనే త్రీ లెవెల్ విధానాన్ని తీసుకురావాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని 3 భాగాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని స్పష్టం చేశారు. క్యూర్, ప్యూర్, రేర్‌గా అభివృద్ధిని 3 భాగాలుగా విభజించుకున్నామని తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు క్యూర్ ఏరియాను సర్వీస్ సెక్టార్‌గా గుర్తించామని అన్నారు. ఓఆర్ఆర్ బయట, ఆర్ఆర్ఆర్ లోపల ఉన్న ప్యూర్ ఏరియాను తయారీ రంగంగా గుర్తించామని, ఆర్ఆర్ఆర్ బయట ఉన్న రేర్ ఏరియాను అగ్రికల్చర్ సెక్టార్‌గా గుర్తించామని వెల్లడించారు.తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి తెలంగాణ రైజింగ్-2047 మాస్టర్ ప్లాన్‌ను ఆవిష్కరించుకున్నామని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. మూసీ రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి, సంస్కృతికి అనుసంధానించబోతున్నామని అన్నారు. హైదరాబాద్ నగరంలో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని, హైదరాబాద్‌లో ఆర్టీసీలో ఈవీ బస్సులను తీసుకొస్తున్నామని వెల్లడించారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో ఆటోలకు ఉచితంగా రెట్రో ఫిట్టింగ్ చేయించి ఈవీ వాహనాలుగా మార్చబోతున్నామని పేర్కొన్నారు.

# తమిళనాడు సీఎంగా విజయ్... నేడే ప్రమాణ స్వీకారం

**ఇవాళ తమిళనాడు రాజకీయాల్లో నాటకీయ పరిణామాలు**

**టీవీకే పార్టీకి మద్దతు ప్రకటించిన వీసీకే, ఐయూఎంఎల్**

**120 సీట్ల బలంతో గవర్నర్ ను కలిసిన విజయ్**

**విజయ్ తో భేటీ కోసం కేరళ పర్యటన రద్దు చేసుకున్న గవర్నర్**

**రేపు చెన్నై నెహ్రూ స్టేడియంలో మధ్యాహ్నం 3 గంటలకు ప్రమాణ స్వీకారం**



తమిళ రాజకీయాల్లో కొద్దిరోజులుగా నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ అధినేత విజయ్, తమిళనాడు నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసేందుకు మార్గం సుగమమైంది. నేడు మధ్యాహ్నం 3 గంటలకు చెన్నైలోని నెహ్రూ స్టేడియంలో ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయనున్నారు.చోటుచేసుకున్న నాటకీయ పరిణామాల మధ్య, విజయ్ చెన్నైలోని లోక్‌భవన్‌లో ఇన్‌చార్జ్ గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్‌తో సమావేశమయ్యారు. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన 120 మంది సభ్యుల మద్దతు తనకు ఉందని, ఇందుకు సంబంధించిన లేఖలను ఆయన గవర్నర్‌కు సమర్పించారు. విజయ్‌తో భేటీ కోసమే గవర్నర్ తన కేరళ పర్యటనను రద్దు చేసుకోవడం గమనార్హం. ఎన్నికల ఫలితాలు వెలువడిన నాటి నుంచి విజయ్ గవర్నర్‌ను కలవడం ఇది నాలుగోసారి.తమిళనాడు అసెంబ్లీలో మొత్తం 234 స్థానాలు ఉండగా, ప్రభుత్వ ఏర్పాటుకు 118 మంది సభ్యుల మద్దతు (మ్యాజిక్ ఫిగర్) అవసరం. ప్రస్తుతం టీవీకే బలం 120కి చేరడంతో, విజయ్ ముఖ్యమంత్రి కావడం లాంఛనమే అయింది. ఇవాళ వీసీకేతో పాటు ఐయూఎంఎల్ కూడా టీవీకే పార్టీకి మద్దతు ప్రకటించడం విశేషం.విజయ్ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించేందుకు అన్ని అడ్డంకులు తొలగిపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా టీవీకే శ్రేణులు, అభిమానులు సంబరాల్లో మునిగిపోయారు. పలుచోట్ల బాణసంచా కాల్చి, స్వీట్లు పంచుకుంటూ తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

తొలివార్త
ఆదివారం 10 - 05 - 2026

## అమ్మ... నా మొదటి ప్రపంచం.. మంజుల పత్తిపాటి.

అమ్మ..
ఈ రెండక్షరాల వెనుక
ఎన్నో త్యాగాలు పూడ్చుబడి ఉన్నాయి
ఎన్నో కన్నీళ్లు దాగి ఉన్నాయి ఐనా...
అమ్మ ప్రేమ మాత్రం మారదు..!

మాట రాని సమయాన మనని అర్దం
చేసుకొని ఆకలి దుప్పులు తీర్చిన దేవత
అందుకే...
కాలం మారినా,
మనుషులు మారినా,
అమ్మ ప్రేమ మాత్రం మారదు..!

తన ప్రాణాన్ని రెండు ముక్కలు చేసి
ఒక ముక్కను ప్రపంచానికి పరిచయం
చేసిన హృదయ మూర్తి అమ్మ..!
మన కోసం తన యవ్వనాన్ని
వంటింట్లో కాల్చేసిన యోధురాలు
అమ్మ..!

మన నవ్వు కోసం మన భవిష్యత్తు కోసం
తన బాధలు మౌనంగా గొంతు లోనే
దాచేసిన త్యాగమూర్తి శంకరమ్మ..!
ఎన్ని శత్రు తుఫాన్లు వచ్చినా
మన మీద ఒక్క ధూళి కూడా
పడనివ్వని
మహాతల్లి అమ్మ..!

అమ్మ గురించి కవిత రాయాలంటే
సముద్రంలో నీళ్లు సరిపోవు నాకు
ఎందుకంటే...
సముద్రానికి తీరం ఉంటుంది కాని
అమ్మ ప్రేమకు అంతం లేదు కాబట్టి..!

ఆకాశంలో నక్షత్రాలు సైతం అమ్మ
ముందు తల వంచవలసిందే
ఎందుకంటే...
తన ప్రాణం నెమ్మదిగా కరిగిపోతున్నా
మన జీవితాలు వెలుగుగా ఉండాలని
కోరుకునే కొవ్వొత్తి కాబట్టి..!

అమ్మ ఒడిలో పడుకున్న క్షణం
అమ్మ చేతి ముద్ద తిన్న మధుర
జ్ఞాపకం
గుర్తుంచుకో..!
మన కన్నీళ్లను తుడిచి నేను ఉన్నాను
అని చెప్పిన
అమ్మ గుండెను హత్తుకోని పడుకోని
ఉన్న రోజులు
గుర్తుంచుకో..!

అమ్మ కోసం ఒక రోజు కాదు, ప్రతి
రోజు ప్రత్యేకమే
అమ్మకు మాతృ దినోత్సవ (మే 10) శు
భాకాంక్షలు .



రచన: మంజుల పత్తిపాటి
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్
కమిటీ డైరెక్టర్
యాదాద్రి భువనగిరి జిల్లా
తెలంగాణ రాష్ట్రం
చరవాణి 9347042218.



# తెలంగాణ రాష్ట్ర పెరిక కార్పొరేషన్ వైస్ చైర్మన్ బుడగం శ్రీనివాస్ కి ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆధ్వర్యంలో ఘన సన్మానం



**భద్రాద్రి జిల్లా మే 9 (తొలి వార్త) :** తెలంగాణ రాష్ట్ర పెరిక కార్పొరేషన్ వైస్ చైర్మన్,గా నియమితులైన,బుడగం శ్రీనివాస్, కి, భద్రాచలం పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, అధ్యక్షతన,ఘనంగా శాలువలతో సన్మా నించారు. ఈ సందర్భంగా, ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, మాట్లాడుతూ, బుడగం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీలో,ఎన్ ఎస్ యు ఐ, నుండి తన ప్రస్థానం మొదలుపెట్టి గత 35 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తూ, నేడు ఇంత మంచి పదవిని అధిరోహించడం మనందరితో పాటు,భద్రాచలం ప్రాంత ప్రజలకు పెరిక జాతికి ఎంతో గర్వకారణం.అని కొనియాడారు. ఈ సన్మాన కార్యక్రమంలో, భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ టిపిసిసి జనరల్ సెక్రటరీ నల్లపు దుర్గాప్రసాద్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతరేల రవికుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సరేళ్ళ, నరేష్, జిల్లా కాంగ్రెస్ సెక్రెటరీ మహమ్మద్ జిందా,బ్లక్ కాంగ్రెస్, అధ్యక్షులు బలుసు నాగ సతీష్, భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దోడ్డిపట్ల కోటేష్, రత్నం రామాకాంత్, భీమవరపు వెంకటరెడ్డి, నర్రా రాము, వివిధ వార్డ్ మెంబర్లు బంబోతుల రాజీవ్,బొంత రమణ,నిట్టా రాజు, కారం దుర్గారావు, తాటి ఉదయ్,పెద్దినేని శ్రీనివాస్, ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ అధ్యక్షుడు సరేళ్ళ వెంకటేష్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎడారి ప్రదీప్, ఆకుల వెంకటరమణ, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ చింతరేల అరుణ్ రాజ్, ఓబీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు సూరంపూడి రామ్ ప్రసాద్, ఐ.ఎన్.టి.యు.సి నాయకులు రాగం సుధాకర్, కనకదుర్గమ్మ అమ్మవారి గుడి చైర్మన్ మాగాపు రాజు, ఆర్టీ సోషల్ మీడియా కొత్త శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ నాయకులు జాస్తిగంగా భవాని, మైథిలి, రసూల్, యశోద రాంబాబు, హోటల్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి బత్తుల కృష్ణారెడ్డి,దొడ్డిపట్ల శ్రీనివాస్, పెఠిక సంఘ నాయకులు తిప్పన,సిద్దులు, ఎర్రం శెట్టి నరసింహారావు, వనపర్తి శోభన్, బుడగం రాము, సాగర్ శ్రీను, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## మణికంఠ నగర్ కాలనీలో సీనియర్ సిటిజన్ భవనం శంకుస్థాపన

ముఖ్యఅతిథిగా పాల్గొన్న సింగిరెడ్డి పద్మారెడ్డి, కొత్త కిషోర్ గౌడ్.



**మేడిపల్లి; మే 09, (తొలి వార్త) :** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని మణికంఠ నగర్ కాలనీ రోడ్ నెంబర్ 01 లో మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ సహకారంతో సుమారు 10లక్షల ఎంపీ నిధులతో సీనియర్ సిటిజన్స్ భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బోడుప్పల్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి విశ్వం గుప్త, బిజెపి నాయకులు గోనె శ్రీనివాస్, బోడుప్పల్ ఈస్ట్ బీజేపీ అధ్యక్షుడు ఏర్పుల మహేష్, సిలువేరు శంకర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మణికంఠ నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ భవన నిర్మాణానికి సహకరిస్తున్న ఎంపీ ఈటెల రాజేందర్, బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శైలజ, మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ మాజీ కార్పొరేటర్ పోగుల నరసింహారెడ్డి, ఇతర నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ మాజీ అధ్యక్షుడు బ్రహ్మాచారి, కార్యదర్శి జివి రమణరెడ్డి, ఎన్ఐఎన్ కాలనీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అశ్వాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సమ్మర్ క్యాంప్

ప్రధానోపాధ్యాయురాలు యోగితావేణి



**భద్రాద్రి జిల్లా మే 9 (తొలి వార్త) :** అశ్వాపురం మండల కేంద్రంలో నీ పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాల ప్రైవేటు పాఠశాల లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఈ నెల 11వ తారీఖు నుంచి 25వ తేదీ వరకు సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రధానో పాధ్యాయు రాలు, యోగితావేణి శనివారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె, మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయం 8గంటలనుంచి మధ్యాహ్నం 12గంటలవరకు పాఠశాల ఆవరణ లో ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థులకు వివిధ వినోదాత్మక, విద్యావరమైన కార్యక్రమాలు నిర్వహి స్తామన్నారు. సమ్మర్ క్యాంప్‌లో ఆర్ట్, క్రాఫ్ట్, పఠనం, కథలసమయం, క్రీడలు, ఆటలు, సైన్స్ ప్రయోగాలు, కంప్యూటర్ నైపుణ్యాలు, నృత్యం, సంగీతం, యోగా, ఆరోగ్యసాధనాలు, క్విజ్, మెదడు వ్యాయామ కార్యక్రమాలు నిర్వహిస్తామని విద్యార్థులకు ఆరోగ్యకరమైన స్నాక్స్ అందిస్తామని ప్రధానోపాధ్యారాలు, యోగితావేణి పేర్కొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు : ఏలే చంద్రశేఖర్



**వలిగొండ మే9( తొలి వార్త) :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రానికి చెందిన భోనగిరి యాదగిరి ముదిరాజ్ ఉమారాణి ల కుమారుడు నవీన్ ముదిరాజ్ ఉషా ల వివాహ మహోత్సవం లక్ష్మీ గార్డెన్స్ ఆలేరు పట్టణ కేంద్రంలో జరిగినది ఈ వివాహ మహోత్సవ కార్యక్రమానికి ప్రముఖ వ్యాపారవేత్త భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలే చంద్రశేఖర్ వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాటూరి కృష్ణ పాతకోటి నరేష్ జావేద్ పాత్రికేయ మిత్రులు బాలగోని హనుమంతు, దంతూరి లక్ష్మయ్య కుంభం ప్రదీప్ రెడ్డి మాటూరి సంజీవ బోనగిరి మహేష్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

## కాప్రా మండలంలో జి.ప.ఉ.పా కుశాయిగూడ విద్యార్థుల ప్రతిభ

500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం




**కాప్రా, మే 9 (తొలి వార్త) :** కాప్రా మండల పరిధిలోని జి.ప.ఉ.పా కుశాయిగూడ పాఠశాలలో పదో తరగతి ఫలితాల్లో విశేష ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది.పాఠశాలకు చెందిన విద్యార్థిని జి. యశస్విని 560 మార్కులు సాధించి కాప్రా మండల ప్రథమ స్థానం దక్కించుకోగా, విద్యార్థిని ఎం. సమన్విత 556 మార్కులతో మండల ద్వితీయ స్థానం సాధించింది. ఈ ఇద్దరు విద్యార్థినులు పాఠశాల ప్రథమ, ద్వితీయ ర్యాంకులు కూడా సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అరుణాదేవి మాట్లాడుతూ విద్యార్థుల కష్టపడి చదివిన ఫలితమే ఈ విజయమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు సుమలత, పి. లక్ష్మయ్య, విష్ణువర్ధన్ రెడ్డి, జానీ బేగం విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు విద్యార్థుల విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా ప్రతిభలో ఏమాత్రం తగ్గరని ఈ ఫలితాలు నిరూపించాయని పేర్కొన్నారు.

## భక్తిశ్రద్ధలతో హేమాద్రి వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం





**ఉప్పల్, మే 9 (తొలి వార్త) :** హేమాద్రి వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేం. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించిన ఈ మహోత్సవంలో వేద మంత్రోచ్చారణలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.కార్యక్రమంలో తోటకూర వజ్రేష్ యాదవ్, మాలిపెద్ది సుధీర్ రెడ్డి, మందమూల పరమేశ్వర్ రెడ్డి, చిలుక మధుసూదన్ రెడ్డి, కందాడి హనుమంత్ రెడ్డి, కందాడి అంజి రెడ్డి తదితర ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. మంగళ వాయిద్యాల నడుమ వేద పండితులు పూర్ణకుంభంతో అతిథులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనాలు అందించి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. దేవాలయ కమిటీ సభ్యులు అతిథులను శాలువాలతో సన్మానించారు.భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి దర్శనం చేసుకుని ఆశీస్సులు పొందారు.

## అధికారులు సత్వరమే కేంద్రాలలో నుండి మొక్కజొన్నను గోడౌన్ ల కు తరలించాలి

మాజీ డీసీఎంఎస్ చైర్మన్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల







**భద్రాద్రి జిల్లా మే 9 ( తొలి వార్త) :** పాల్వంచ మండల పరిధిలోని ఉల్వనూరు గ్రామం లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని, శనివారం నాడు, సందర్శించిన సొసైటీ చైర్మన్ కొత్వాల, రైతులు అకాల వర్షాలతో ఇబ్బంది పడకుండా మార్క్‌ఫెడ్ అధికారులు మొక్కజొన్న కేంద్రాల నుండి త్వరతగతిన గోడౌన్ లకు పంపేలా రవాణా చర్యలు చేపట్టాలని పాల్వంచ సొసైటీ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, అధికారులను కోరారు .పాల్వంచ మండలం పరిధిలోని ఉల్వనూరులో పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారు. శనివారం కేంద్రాన్ని పాల్వంచ సొసైటీ చైర్మన్, కొత్వాల శ్రీనివాసరావు సందర్శించారు. మొక్కజొన్న రైతులతో ఈ సందర్భంగా మాజీ డిసిఎంఎస్ చైర్మన్, కొత్వాల, శీనన్న, మాట్లాడుతూ, అకాల వర్షాలతో కేంద్రాల్లోని మొక్కజొన్న కుప్పలు తడుస్తున్నాయనీ, దాని వలన మొక్కజొన్న గింజలు ఫంగస్ చేరి, నల్లబడుతున్నాయన్నారు. దాని వలన మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం వుందన్నారు. మార్క్‌ఫెడ్ అధికారులు,లారీల యాజమాన్యంతో మాట్లాడి మొక్కజొన్నలను సూచించిన గోడౌన్ వద్దకు తరలించేలా అధికారులు చర్యలు, చేపట్టాలని ఈ సందర్భంగా, కొత్వాల, అధికారులకు ఆదేశించారు . ఈ కార్యక్రమంలో సెంటర్ ఇంచార్జి మోహన్ రెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు బరిపటి వాసుదేవరావు, యర్రంశెట్టి ముత్తయ్య,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న గౌడ్, గ్రామంలోని వ్యవసాయ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోదీ బహిరంగ సభను జయప్రదం చేయండి

బిజెపి సీనియర్ నాయకుడు ఈస్ట్ బోడుప్పల్ యాదవ సంఘం అధ్యక్షుడు కొండ ఐలయ్య యాదవ్.

ఎన్ ఐ ఎన్ కాలనీ వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి నాయకులు.



మేడిపల్లి; మే 09, (తొలి వార్త) : ప్రధాని నరేంద్ర మోదీ మూడవసారి ప్రధానమంత్రి బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా తెలంగాణకు వస్తున్న సందర్భంగా, ఆదివారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిజెపి నాయకులు పిలుపునిచ్చారు. శనివారం బోడుప్పల్ పరిధిలోని ఎన్ ఐ ఎన్ కాలనీలో గల శ్రీ వేంకటేశ్వర శివాంజనేయ స్వామి దేవాలయంలో బిజెపి సీనియర్ నాయకులు, ఈస్ట్ బోడుప్పల్ యాదవ సంఘం అధ్యక్షుడు కొండ ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేశం సుభిక్షంగా ఉండాలని, ప్రధాని సభకు ప్రజలు భారీగా తరలివచ్చి దిగ్విజయం చేయాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోనె శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు సిల్వేరు శంకర్, బోడుప్పల్ ఈస్ట్ బిజెపి అధ్యక్షులు మహేష్, ప్రధాన కార్యదర్శి కిరణ్ గౌడ్, ఉపాధ్యక్షులు రాజిరెడ్డి తది తరులు పాల్గొన్నారు.ఆలయాన్ని దర్శించుకుని పూజలు నిర్వహించిన బిజెపి నాయకులను ఆలయ మరియు కాలనీ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు ఏనుగు ప్రతాప్ రెడ్డి,చైర్మన్ దీటి గణేష్, వైస్ చైర్మన్ కొండా ఐలయ్య యాదవ్, ఎన్ ఐ ఎన్ కాలనీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు రెడ్డిగారి రమేష్ రెడ్డి,కోశాధికారి బి.మల్లయ్య తదితరులు పాల్గొని బిజెపి నాయకు లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధాని మోదీ రాకతో రాష్ట్రంలో కొత్త ఉత్సాహం నెలకొంటుందని, రేపటి సభ చారిత్రాత్మకం అవుతుందని నాయకులు ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.

## కుంభం పౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేలకు నిరుద్యోగ యువత నుండి విశేష స్పందన లభి స్తుంది





**భువనగిరి రూరల్ మే 9 (తొలి వార్త) :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం కుంభం ఫౌండేషన్ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని న్యూ డైమెన్షన్ స్కూల్‌లో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా కార్యక్రమానికి నిరుద్యోగ యువత నుంచి విశేష స్పందన లభిస్తోంది.గౌరవ భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నిన్న జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా, ఇప్పటి వరకు 2600 పైచిలుకు మంది అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. అందులో ఇప్పటికే 1800 మందికి స్క్రీనింగ్ నిర్వహించి టోకెన్ కేటాయింపు చేయడం జరిగింది.రేపు వివిధ ప్రముఖ కంపెనీల ప్రతినిధులు నిర్వహించే ఇంటర్వ్యూల అనంతరం ఎంపికైన అభ్యర్థులకు గౌరవ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్వయంగా నియామక పత్రాలు అందజేయనున్నారు. ఈ మెగా జాబ్ మేళా ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యంగా కుంభం ఫౌండేషన్ కృషి చేస్తోందని నిర్వాహకులు తెలిపారు.

## ఉప్పల్‌లో శాంతిభద్రతల బలోపేతంపై ఎమ్మెల్యే సీపీ తో చర్చలు



**ఉప్పల్, మే 9 (తొలి వార్త) :** మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ సుమతి ఐపీఎస్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ పరిధిలోని శాంతిభద్రతల పరిస్థితులపై విస్తృతంగా చర్చించారు. ప్రజలకు మరింత మెరుగైన పోలీసింగ్ సేవలు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగినట్లు సమాచారం. ఉప్పల్ నియోజకవర్గంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలు, కాలనీల్లో భద్రతా ఏర్పాట్లు, మహిళల రక్షణ కోసం ప్రత్యేక చర్యలు, రాత్రి పహారా బలోపేతం వంటి అంశాలను ఎమ్మెల్యే కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా పోలీస్ శాఖ స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని కోరారు.దీనికి స్పందించిన సీపీ సుమతి ఐపీఎస్ ప్రజల భద్రత పోలీస్ శాఖకు అత్యంత ప్రాధాన్యమని పేర్కొన్నారు. ఉప్పల్ ప్రాంతంలో నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, మహిళల భద్రతపై మరింత దృష్టి సారించి పోలీసింగ్‌ను బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి నీలం రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, పార్టీ నాయకులు కాసం మహిపాల్ రెడ్డి, రాజిరెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గన్ని సంచులు సరఫరా చేయాలి.

స్థానిక రైస్ మిల్లులు కేటాయింపులు చేయాలి.

తరుగు లేకుండా కొనుగోలు చేయాలి.

రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు.

వైరా డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణ.





**కొనిజర్ల మే 9 తొలి వార్త :** కొనిజర్ల తహసిల్దార్ కార్యాలయం ఎదుట రైతుల ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు ఆందోళన నిర్వహించారు. గన్ని సంచులు సరఫరా చేయాలి. స్థానిక రైస్ మిల్లులు కేటాయింపులు చేయాలి. పరుగు లేకుండా కొనుగోలు చేయాలని, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తహసిల్దార్ అరుణ తో ఫోన్లో మాట్లాడి సమస్యలు వివరించిన తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు. స్పందించిన జిల్లా హాజరు కలెక్టర్ తహసిల్దార్ మండల కేంద్రంలో రైతులకు 10,000 గన్ని సంచులు సరఫరా చేసి రైతులకు అందించిన కొనుగోలు సిబ్బంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, వైరా డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణ జిల్లా సీనియర్ నాయకులు కొప్పుల కృష్ణయ్య తో పాటు వందలాది మంది రైతులు పాల్గొన్నారు.

## రైతులను... రా...రాజు,ను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



**భద్రాద్రి జిల్లా మే 9 (తొలి వార్త) :** దుమ్ముగూడెం మండలంలో పెద్దనల్లబల్లి గ్రామంలో ప్రజా పాలనా – ప్రగతి ప్రణాళిక,రైతు వారము సందర్భంగా నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనులను దగ్గరకు స్వయంగా వెళ్లి రైతులతో మాట్లాడిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఆయన, మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులను, రా...రాజు,ను చేసి, అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్లడానికి ముందు ఉంటుందని తెలిపారు. ప్రజా క్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఇన్చార్జ్ ఎండి నవాబ్, మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన

ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి



**భద్రాద్రి జిల్లా మే 9 (తొలి వార్త) :** అశ్వాపురం మండల కేంద్రంలో గల హెవీ వాటర్ ప్లాంట్, కాలనీలో,ని తరంగిని ఫంక్షన్ హాల్ నందు, శనివారం నాడు జరిగిన,మంచినీళ్ల లక్ష్మయ్య,భారతి దంపతుల కుమారుడు, సాయికుమార్, సుమలత, వివాహ వేడుకకు ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, ఈ సందర్భంగా వివాహ వేడుక లో నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమం లో పొంగులేటి శీనన్న సైన్యం మండల అధ్యక్షుడు ముత్తినేని వాసు, మండల మాజీ ఎంపీపీ ముత్తి నేని సుజాత,మాజీ ఎంపిటీసీ కమటం నరేష్, పర్వత నరేష్, నెహ్రూ, తిరుమలరావు, తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్సల్ హ్యూమన్ రైట్స్ ,లీగల్ అవేర్నెస్ అసోసియేషన్

### రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా గడ్డమీది సాయి కిరణ్ గౌడ్.



**మేడిపల్లి; మే 09, (తొలి వార్త) :** తెలంగాణ రాష్ట్ర యూనివర్సల్ హ్యూమన్ రైట్స్, లీగల్ అవేర్నెస్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్గా గడ్డమీది సాయి కిరణ్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఫౌండర్ డైరెక్టర్ కమలాకర్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకుర మల్లారెడ్డి చేతుల మీదుగా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియామక పత్రాన్ని సాయి కిరణ్ కు అందజేశారు. అనంతరం ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజలకు సహాయసహకాలు అందజేస్తూసంస్థ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. సాయి కిరణ్ మాట్లాడుతూ, సమాజంలో మానవ హక్కుల పరిరక్షణ తన ప్రధాన లక్ష్యమని...హక్కుల కోసం కృషి చేస్తానని...అలాగే ప్రజల్లో చట్టపరమైన అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి, ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఫౌండర్ ,ఎండీ కమలాకర్, యూత్ ప్రెసిడెంట్ ఎల్లంకి పూజిత, మేడ్చల్ డిస్టిక్ ప్రెసిడెంట్ బత్తినీ మీనా, వైస్ ప్రెసిడెంట్ తిరుపతి జంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**చౌటుప్పల్,మే09 (తొలివార్త):** చౌటుప్పల్ మండల పరిధి దండు మల్కాపురం చెరువు సమీపంలో జాతీయ రహదారి-65 శనివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. చౌటుప్పల్ సీఐ జి.మన్మధ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం భూధాన్ పోచంపల్లి మండలం బీమనపల్లి గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ మీసాల యాదయ్య (54) అను లారీ డ్రైవర్ భద్రాచలం నుండి హైదరాబాదుకు పేపర్ లోడ్ తీసుకొని వచ్చి హైదరాబాదులో అన్ లోడ్ చేసి తిరుగు ప్రయాణంలో మండల పరిధిలోని దండు మల్కాపురం దాబా వద్ద పెట్టి లారీని పార్కింగ్ చేసి టిఎస్30బి 995 నెంబర్ గల స్కూటీపై గలదానిపై తన స్వగ్రామమైన భీమనపల్లికి వచ్చి,తిరిగి లారీ వద్దకు శనివారం తెల్లవారుజామున వెళుతుండగా మార్గమధ్యలో ఉదయం 3:30గంటల సమయంలో మల్కాపురం చెరువు వద్దకు రాగానే స్కూటీలో పెట్రోల్ అయిపోయిందని స్కూటీని తోసుకుంటూ హైవే పక్కన నుండి వెళ్తుండగా,అదే రూట్లో వెనుక నుండి వస్తున్న టిఎస్07 జిజి 8319 నెంబర్ గల కారు డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి అతన్ని వెనుక నుండి ఢీకొట్టగా అతని తలకు బలమైన రక్తగాయమై అక్కడికక్కడే మరణించాడు.వెంటనే మృతదేహాన్ని చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. హైదరాబాద్ కు చెందిన కారు డ్రైవర్ ధూపాటి కళ్యాణ్ కృష్ణ పై మృతిని కుమారుడు మీసాల శ్రీకాంత్ చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని సీఐ మన్మధ కుమార్ తెలిపారు.

జి మన్మధ కుమార్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చౌటుప్పల్

## ప్రధాని మోడీ మహాసభకు భారీ ఏర్పాట్లు

### పాంప్లెట్లు పంపిణీ చేసి ప్రజలను ఆహ్వానించిన బీజేపీ నేతలు





**ఉప్పల్, మే 9 (తొలి వార్త) :** సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్లో నిర్వహించనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మహాసభను విజయవంతం చేయాలని బీజేపీ నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు. మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తెలంగాణ రాష్ట్రానికి ప్రధాని మోడీ రానున్న నేపథ్యంలో ఈ సభకు ప్రత్యేక ప్రాధాన్యం ఏర్పడిందని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ప్రాంతాల్లో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు పాంప్లెట్లు పంపిణీ చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి, సభకు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. బీజేపీ మేడ్చల్ కౌన్సిల్ మెంబర్ సంగిశెట్టి రవీంద్రసాగర్ మాట్లాడుతూ, దేశాభివృద్ధిలో ప్రధాని మోడీ నాయకత్వం కీలకమని పేర్కొన్నారు. తెలంగాణలో కూడా పార్టీ బలోపేతానికి ఈ మహాసభ దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు సబితా యాదవ్, డివిజన్ ప్రెసిడెంట్ నరేష్ సాగర్, డివిజన్ ప్రెసిడెంట్ పుష్పలతతో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైనారిటీ నాయకుల బహుకరణ వేళ.మతసామరస్యం వెల్లి విరిసిన వేళ.



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, మే 9,తొలి వార్త ప్రతి నిధి :** హనుమాన్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే గారికి చిరు కానుకను బహుకరించిన మైనారిటీ నాయకులు. కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 125 - గాజుల రామారం డివిజన్ సుభాష్ చంద్రబోస్ నగర్ కి చెందిన మైనార్టీ నాయకులు ఫయాజ్ బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి హనుమాన్ జయంతిని పురస్కరించుకొని తాను స్వయంగా రూపొందించిన హనుమాన్ చిత్రపటాన్ని ఎమ్మెల్యే కి బహుకరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆహ్వాన పత్రికలను అందజేసిన భారతీయ జనతా పార్టీ కార్పొరేటర్ రావుల శేషగిరి.



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, మే 9, తొలి వార్త ప్రతి నిధి :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సర్కిల్ పరిధిలో బిజెవైఎం శ్రేణులు ఉత్సాహంగా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాయి. దేశ ప్రధాని నరేంద్ర మోదీ రేపు 10 వ తేదీ విచ్చేస్తున్న సందర్భంగా పెరడ్ గ్రౌండ్స్ లో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ, స్థానిక ఆక్సిజన్ పార్క్ మరియు ఉషోదయ పార్కులలో వాకర్స్కు ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సెల్ గాజుల రామారం డివిజన్ మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి మాట్లాడుతూ.మోదీ పాలనలో దేశం సాధిస్తున్న ప్రగతిని వివరించారు. సభకు ప్రజలు మరియు యువత పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పార్కుకు వచ్చిన వాకర్స్తో నేరుగా మాట్లాడుతూ సభ ప్రాముఖ్యతను వివరించి, వారిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చా నాయకులు రావుల పృథ్వి, మురళీకృష్ణ, మంజునాథ్, నర్సింహ,మురళి,వెంకన్న, పవన,రామరావు,కార్తీక్ బిజెవైఎం నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాప్రా సర్కిల్లో ఈ-వేస్ట్ సేకరణ, జనాభా లెక్కలపై అవగాహన కార్యక్రమాలు

### ప్రజా పాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఈ-వేస్ట్ డ్రైవ్

### జనాభా లెక్కల సేకరణకు 2 కె రన్ నిర్వహించిన అధికారులు







**కాప్రా, మే 9 (తొలి వార్త) :** కాప్రా సర్కిల్ పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ-వేస్ట్ సేకరణ కార్యక్రమాన్ని అధికారులు విస్తృతంగా నిర్వహించారు. కుషాయిగూడ, సైనిక్పురి, చర్లపల్లి ప్రాంతాల్లో ప్రత్యేక సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల వద్ద ఉన్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీహరి, శానిటరీ సూపర్వైజర్ సుదర్శన్, జవాన్లు రామకృష్ణ, రాజన్ తదితర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




ఆదివారం రోజున కూడా ఈ కార్యక్రమం కొనసాగుతుందని, ప్రజలు తమ వద్ద ఉన్న ఈ-వేస్ట్ను సమీప కేంద్రాలకు అందజేసి సహకరించాలని అధికారులు కోరారు. ఇదే సమయంలో జనన గణన జనాభా లెక్కల సేకరణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీహరి, నాచారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ నిత్యానంద్ ఆధ్వర్యంలో 2 కి రన్ / వాక్ నిర్వహించారు. కాప్రా సర్కిల్ కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ ఈసీఐఎల్ ఎక్స్ రోడ్డు మీదుగా రాధిక రోడ్ వరకు సాగింది. ఈ కార్యక్రమంలో కెసిసిసి ప్రెసిడెంట్ సంజీవరెడ్డి, ఈసీఐఎల్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, మౌలాలి హౌసింగ్ బోర్డ్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటాచారి, కమలనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, సాయి సుధీర్ డిగ్రీ కాలేజీ ఎన్ సీ సి క్యాడెట్లు, లెఫ్టినెంట్ బొప్పాని విజయ్తో పాటు విద్యార్థులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన సంజీవరెడ్డి, వెంకటాచారి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సెల్ఫ్ ఎన్యూమరేషన్ విధానం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. జనాభా లెక్కల సేకరణకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. డిప్యూటీ కమిషనర్లు శ్రీహరి, నిత్యానంద్ మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీ వరకు ప్రజలు సెల్ఫ్ ఎన్యూమరేషన్ పూర్తి చేసుకోవాలని, 11వ తేదీ నుంచి ఇంటింటికీ వచ్చే సిబ్బందికి సహకరించాలని కోరారు. జూన్ 9 వరకు జనాభా లెక్కల సేకరణ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు.

## వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం పై

### ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆధ్వర్యంలో అభినందన సభ,



**భద్రాద్రి జిల్లా మే 9 (తొలి వార్త) :** భద్రాచలం పట్టణ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, 40 ఏళ్ల రాజకీయ ప్రస్థాన వేడుకలు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు,ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత, అపర భగీరథుడు తుమ్మల, చిత్రపటానికి అభిమానులు పాలాభిషేకం చేసి 40 వ రాజకీయ ప్రస్తానని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా, క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన అభినందన సభకు ముఖ్య అతిథులుగా హాజరైన భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు, డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మాట్లాడుతూ,40 ఏళ్లుగా దిగ్విజయంగా ప్రజాసేవలో కొనసాగుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.తుమ్మల అంటే అభివృద్ధి.. అభివృద్ధి అంటే తుమ్మల' అని కొనియాడుతూ, ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో,టీడీపీ హయాంలో మంత్రిగా ఉండి, నేటి వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రగతిలో మంత్రి తుమ్మల,ది చెరగని ముద్ర. ఏజెన్సీ ప్రాంతాలలో మారుమూల గిరిజన గ్రామాలకు రోడ్ల సౌకర్యాలు బ్రిడ్జిలు, కల్వర్టులు, మంజూరు చేయించి అనేక రంగాల్లో అభివృద్ధి చేశారని, భద్రాచలం పట్టణంలో గోదావరి వెంట కరకట్ట నిర్మాణానికి అనేక నిధులు మంజూరు చేయించి భద్రాచలం పుణ్యక్షేత్రమైన పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధికి ముందుండి శ్రీకారం చుట్టారని, ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర పెరిక కార్పొరేషన్ వైస్ చైర్మన్, బుడగం శ్రీనివాసరావు, భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు మండల ముఖ్య నేతలు పాల్గొని, అనంతరం, మంత్రి తుమ్మల 40 ఏళ్ల రాజకీయ ప్రస్థానానీ పురస్కరించుకొని, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులు, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పరిశోధన రంగంలో 'సిద్ధార్థ' సరికొత్త రికార్డు: 175+ ఐఈఈఈ పబ్లికేషన్లతో ఘనత!

**నారపల్లి ,హైదరాబాద్, మే 09 (తొలివార్త) :** విద్యా రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్న సిద్ధార్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ & సైన్సెస్ (ఎస్ఐటిఎస్), తాజాగా పరిశోధన మరియు సాంకేతిక రంగాల్లో అరుదైన మైలురాయిని అధిగమించింది. ఒకే విద్యా సంవత్సరంలో 175 కి పైగా విజయవంతమైన ఐఈఈఈ ప్రాజెక్ట్ రిజిస్ట్రేషన్లు మరియు రీసెర్చ్ పేపర్ పబ్లికేషన్లను సాధించి, జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకుంటోంది.






### ప్రముఖుల సమక్షంలో అభినందన సభ

ఈ ప్రతిష్టాత్మక విజయాన్ని పురస్కరించుకుని కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో, జెఎన్టియుహెచ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు మరియు జగిత్యాల జెఎన్టియుహెచ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. నరసింహ , మరియు మాజీ ఉపకులపతి డా. ప్రసాద్ బి. ఆంజనేయ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు ఎస్ ఐ టి ఎస్ చైర్పర్సన్ శ్రీమతి వి. జ్యోతి ని ఘనంగా సన్మానించి, అభినందనలు తెలియజేశారు. విద్యార్థుల్లో పరిశోధనా తృష్ణను పెంచుతూ, ఇంతటి భారీ స్థాయిలో పబ్లికేషన్లు సాధించడం వెనుక యాజమాన్యం మరియు అధ్యాపకుల కృషి ఎంతో ఉందని వారు కొనియాడారు.

### భవిష్యత్ అవసరాలకు తగ్గట్టుగా 'ఏజెంటిక్ ఏఐ' కోర్సులు

సాంకేతిక మార్పులకు అనుగుణంగా ఎస్ ఐ టి ఎస్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాబోయే విద్యా సంవత్సరం నుండి విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడమే లక్ష్యంగా సరికొత్త కోర్సులను ప్రవేశపెడుతోంది.

క్వాంటం కంప్యూటింగ్, ఏజెంటిక్ ఏఐ,జనరేటివ్ ఏఐ,ఓపెన్ ఏఐ టెక్నాలజీస్ ఈ కోర్సులను కేవలం సీనియర్ విద్యార్థులకే కాకుండా, మొదటి సంవత్సరం సెకండ్ సెమిస్టర్ నుండే అందుబాటులోకి తీసుకురావడం విశేషం. దీనివల్ల విద్యార్థులకు ప్రారంభం నుండే ప్రాక్టికల్ నాలెడ్జ్ లభిస్తుందని, తద్వారా అంతర్జాతీయ స్థాయి ప్లేస్మెంట్ అవకాశాలు మెరుగుపడతాయని కళాశాల వర్గాలు తెలిపాయి.

### అడ్మిషన్లు ప్రారంభం

ప్రస్తుతం ఎస్ఐటిఎస్ లో బీటెక్, ఎంటెక్, ఫార్మసీ మరియు డిప్లమా కోర్సులలో 2026 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. నాణ్యమైన విద్యతో పాటు అంతర్జాతీయ స్థాయి సాంకేతిక పరిజ్ఞానాన్ని పొందాలనుకునే విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు.

మరిన్ని వివరాలకు కళాశాల అధికారిక వెబ్సైట్ ఠఠఠ.ండఱ-ఎష్ఘుతీష్ఘు.శీతీస్ర.ఱఅ ను సందర్శించవచ్చు.

**ముగింపు:** "ఈ విజయం మా విద్యార్థులు మరియు అధ్యాపక బృందం యొక్క నిరంతర శ్రమకు నిదర్శనం. భవిష్యత్తులో కూడా ఎస్ఐటిఎస్ ను పరిశోధనలకు కేరాఫ్ అడ్రస్గా నిలుపుతాం," అని ఈ సందర్భంగా చైర్పర్సన్ శ్రీమతి వి. జ్యోతి హర్షం వ్యక్తం చేశారు.

## బిజెపి బహిరంగ సభకు ట్రాఫిక్ పార్కింగ్ ప్రత్యేక ఏర్పాట్లు

### వివిధ మార్గాల నుంచి వచ్చే బస్సులకు ప్రత్యేక డ్రాపింగ్ పాయింట్లు, పార్కింగ్ స్థలాలు




**ఉప్పల్, మే 9 (తొలి వార్త) :** హైదరాబాద్లో నేడు ఆదివారం రోజున నిర్వహించనున్న బిజెపి భారీ బహిరంగ సభ నేపథ్యంలో నగరంలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక మార్గదర్శకాలను జారీ చేశారు. వివిధ జిల్లాల నుంచి వచ్చే బస్సులకు ప్రత్యేక డ్రాపింగ్ పాయింట్లు, పార్కింగ్ ప్రదేశాలు కేటాయించినట్లు అధికారులు వెల్లడించారు. ఎల్.బి.నగర్, ఉప్పల్ మార్గం ద్వారా నల్గొండ, ఖమ్మం, వరంగల్ ప్రాంతాల నుంచి వచ్చే బస్సులు ఉప్పల్ ప్రాంతంలో ప్రయాణికులను దింపాల్సి ఉంటుంది. ఈ బస్సులకు ఐఏఎల్ఏ పార్కింగ్, ఉప్పల్ స్టేడియం, ఉప్పల్ భగాయత్, రైల్వే డిగ్రీ కాలేజ్ మరియు ఆర్.ఆర్.సి గ్రౌండ్స్ వద్ద పార్కింగ్ సదుపాయం కల్పించారు. మొత్తం సుమారు 1200కు పైగా బస్సులకు ఇక్కడ పార్కింగ్ అవకాశం ఉండనుంది. ఈ మార్గానికి సంబంధించిన వివరాల కోసం ఉప్పల్ ట్రాఫిక్ ఎస్ హెచ్ ఓ నాగరాజును సంప్రదించాలని సూచించారు.మెదక్, నిజామాబాద్, కరీంనగర్ ప్రాంతాల నుంచి బోయిన్పల్లి, తిరుమలగిరి మీదుగా వచ్చే బస్సులు ధోబీఘాట్ వద్ద ప్రయాణికులను దింపాల్సి ఉంటుంది. బైసన్ పోలో గ్రౌండ్, ధోబీఘాట్, ఇంపీరియల్ గార్డెన్ మరియు బోయిన్పల్లి మార్కెట్ యార్డ్ వద్ద పార్కింగ్ సదుపాయాలు ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతాలకు సంబంధించిన సమాచారం కోసం తిరుమలగిరి ట్రాఫిక్ ఎస్ హెచ్ ఓ వి. సర్దార్ నాయక్ను సంప్రదించాలని అధికారులు తెలిపారు.మహబూబ్నగర్, సంగారెడ్డి, కర్ణాటక ప్రాంతాల నుంచి మెహదీపట్నం, హైటెక్ సిటీ, చాదర్ఘాట్ మార్గాల ద్వారా వచ్చే బస్సులకు సంజీవయ్య పార్క్, నెక్లెస్ రోడ్ లేదా నల్లగుట్ట సబ్ స్టేషన్ వద్ద డ్రాపింగ్ పాయింట్లు కేటాయించారు. నెక్లెస్ రోడ్, ఎన్టీఆర్ స్టేడియం, బస్ భవన్, నిజాం కాలేజీ, ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ మరియు పబ్లిక్ గార్డెన్లలో పార్కింగ్ ఏర్పాట్లు చేశారు.అన్ని పార్కింగ్ ప్రదేశాలు నిండిపోతే వాహనాలను నగర శివార్లలో నిలిపివేయనున్నట్లు ట్రాఫిక్ అధికారులు స్పష్టం చేశారు. సభకు హాజరయ్యే ప్రజలు, వాహనదారులు ట్రాఫిక్ పోలీసులకు సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## రోడామేస్త్రి నగర్ డివిజన్ పరిధిలో లెనిన్ నగర్ నూతన అధ్యక్షుడిని సన్మానించిన మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్.




**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, మే 9,తొలి వార్త ప్రతి నిధి :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని రోడా మేస్త్రి నగర్ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి లెనిన్ నగర్ కాలనీ అధ్యక్షుడికి జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన పింగళి రాజిరెడ్డి ఈరోజు కార్పొరేటర్ జగన్ ని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ జగన్ మాట్లాడుతూ అధ్యక్షుడిగా విజయం సాధించిన రాజిరెడ్డి కి . సెక్రటరీ. సి ఏచ్ .సాయిలు శుభాకాంక్షలు అభినందనలు తెలియపరుస్తూ, కాలనీ అభివృద్ధికి నూతన అధ్యక్షుడు మరియు వారి కార్యవర్గం కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లెనిన్ నగర్ కాలనీ సభ్యులు తార సింగ్, రామ్ నరసయ్య, మల్లారెడ్డి.రవీందర్ రెడ్డి, భాస్కర్. తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఎంటి హిందూ దేవాలయంలో జరిగిన హనుమాన్ మహా పూజలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్.



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, మే 9, తొలి వార్త ప్రతి నిధి :** కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఈరోజు హెచ్ఎంటి హిందూ దేవాలయంలో నిర్వహించిన హనుమాన్ మహా పూజ కార్యక్రమంలో పాల్గొని ఆ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆ స్వామివారి దివ్య ఆశీస్సులు కృపా కటాక్షాలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం హనుమాన్ మహా పూజ నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించి నా స్వామి వారు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ మాలదార స్వాములు దిలీప్ గౌడ్, నాగరాజు గౌడ్ తో పాటు పెద్ద సంఖ్యలో హనుమాన్ మాలధర స్వాములు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంజనాపురం వాసి వాడదేబ్బతో మృతి



**భద్రాద్రి జిల్లా బూర్గంపాడు మే 9 ( తొలివార్త ) :** బూర్గంపహాడ్ మండల పరిధిలోని అంజనాపురం గ్రామానికి చెందిన బానోత్ భిక్షం అలియాస్ బిచ్చ ఈరోజు వడదెబ్బ తగిలి మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. తీవ్ర ఎండల కారణంగా అస్వస్థతకు గురైన భిక్షం పరిస్థితి విషమించడంతో ఆయన ప్రాణాలు కోల్పోయినట్లు గ్రామస్థులు తెలిపారు. మృతుడు నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి కాగా, కుటుంబ పోషణ బాధ్యత మొత్తం ఆయనపైనే ఉండేది. ఆయనకు భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుటుంబానికి అండగా నిలిచే పెద్ద మనిషి ఆకస్మికంగా మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ఘటన గ్రామ ప్రజలను కూడా కలచివేసింది. భిక్షం మృతి వార్త తెలిసిన వెంటనే గ్రామస్థులు, బంధువులు ఆయన నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కష్ట సమయంలో ప్రభుత్వం మరియు దాతలు ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఇటీవల పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. మధ్యాహ్న సమయంలో ఎండలో ఎక్కువసేపు తిరగకూడదని, తగినంత నీరు తాగాలని, వృద్ధులు మరియు కూలీ పనులు చేసే వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరిస్తున్నారు.

## వర్ని జాకోరా క్రాస్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం : బస్సు-టిప్పర్ ఢీ, 25 మందికి గాయాలు

**ఒకే వేబిల్‌పై రెండు లారీలు.. అక్రమ ఇసుక రవాణాపై అధికారుల నిర్లక్ష్యమే కారణమా?**





**నిజామాబాద్ జిల్లా మే 09 ( తొలి వార్త) :** వర్ని ,:మండలంలోని జాకోరా క్రాస్ వద్ద శుక్రవారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బడాపహాడ్ నుంచి వర్ని వైపు వస్తున్న బస్సును, ఎదురుగా ఇసుక లోడుతో వెళ్తున్న టిప్పర్ వేగంగా ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న సుమారు 25 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. వెంటనే స్పందించిన స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించడంతో,క్షతగాత్రులను హుటాహుటిన వర్ణి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి అక్కడ చికిత్స అందిస్తున్నారు.స్థానికుల ఆగ్రహం: ఒక్క వేబిల్‌పైనే రెండు లారీలు ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నాయని, అధికారులు పట్టించుకోకపోవడం వల్లే ఇలాంటి ప్రమాదాలు పునరావృతమవుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.సమాచారం అందుకున్న వర్ణి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అక్రమ ఇసుక రవాణా ఆరోపణలపై కూడా విచారణ జరుపుతామని

## మొండికుంట గ్రామంలోని శనివారం, సంతకు పోటెత్తుతున్న ప్రజలు





**భద్రాద్రి జిల్లా మే 9 (తొలి వార్త) :** అశ్వాపురం మండలంలోని మొండికుంట గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారాంతపు సంతకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో సంత ప్రాంగణంలో పారిశు ధ్యం, వాహన పార్కింగ్, విద్యుత్ వెలుగులు వంటి అన్ని రకాల సౌకర్యాలను సమకూర్చడంతో వ్యాపారులు, కొనుగోలు దారులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.సంతలో కూరగాయలు, పండ్లు, నిత్యావసర వస్తువులు, గృహోపకరణాలు తదితర వస్తువులు సరసమైన ధరలకు అందుబాటులో ఉండటంతో ప్రజలు భారీగా తరలివస్తున్నారు. వ్యాపారస్తులు కూడా నాణ్యమైన వస్తువులను తక్కువ ధరలకే అందిస్తూ వినియోగదారులను ఆకట్టుకుంటున్నారు.గ్రామ ప్రజలకు ఉపయోగపడే విధంగా సంతను మరింత అభివృద్ధి చేసేందుకు గ్రామపంచాయతీ ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని సర్పంచ్ సంధ్య విలేకరులకు తెలిపారు. వారాంతపు సంత గ్రామ ఆర్థిక వ్యవస్థకు తోడ్పాటునిస్తూ గ్రామంలో సందడి వాతావరణాన్ని తలపిస్తుంది. ఈ సందర్భంగా మొండికుంట గ్రామంలోని శనివారం వారపు సంతకు వివిధ గ్రామాల నుండి వస్తున్నటువంటి దూర ప్రాంతాల నుండి సంతకు వచ్చినటువంటి ప్రజలను విలేకరులు సంప్రదించగా, వారు మాట్లాడుతూ, ఇంట్లోకి కావలసినటువంటి నిత్యవసర సరుకులు తక్కువ ధరలకు లభిస్తున్నాయని, సంత మొండికుంట గ్రామంలో ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని, సంతను ఏర్పాటు చేసిన వారిని అభినందిస్తున్నామని వారు విలేకరులకు తెలిపారు.

# ఏపీ ఫైల్స్ క్లియరెన్స్‌లో మంత్రులకు ర్యాంకులు

**తొలి స్థానం ఎవరిదంటే..!**

**పాలనలో వేగం పెంచేందుకు ఫైళ్లను 24 గంటల్లో క్లియర్ చేయాలని సీఎం సూచన**

**ఫైల్స్ క్లియరెన్స్‌లో మంత్రి అచ్చెన్నాయుడుకు మొదటి ర్యాంకు**

**పనితీరులో వెనుకబడ్డ మంత్రులు సవిత, పయ్యావుల, కొల్లు రవీంద్ర**

**సీఎస్ సాయిప్రసాద్ పనితీరును ప్రత్యేకంగా అభినందించిన చంద్రబాబు**

**ప్రతిపక్షాల విమర్శల నేపథ్యంలో మంత్రుల ర్యాంకులను ఇకపై బహిర్గతం చేయవద్దని నిర్ణయం**




పాలనలో వేగం పెంచడంపై సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించారు. కీలకమైన ఫైళ్లను 24 గంటల్లోపు పరిష్కరించాలని, అప్పుడే ప్రభుత్వం వేగంగా నిర్ణయాలు తీసుకోగలుగుతుందని స్పష్టం చేశారు. ఫైళ్ల క్లియరెన్స్ వేగమే 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ గవర్నెన్స్'లో అత్యంత కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. అమరావతిలో జరిగిన కలెక్టర్ల సదస్సులో మంత్రులు, కార్యదర్శులు, అధికారులకు ఆయన ఈ మేరకు కీలక సూచనలు చేశారు.ప్రభుత్వ పనితీరును మెరుగుపరిచే చర్యల్లో భాగంగా ఈ-ఫైల్స్ పరిష్కార వేగం ఆధారంగా మంత్రులకు ర్యాంకులు ఇచ్చినట్లు తెలుస్తోంది. 2026 మార్చి 11 నుంచి మే 5 మధ్య కాలంలో ఫైళ్ల పరిష్కారానికి తీసుకున్న సమయాన్ని ప్రామాణికంగా తీసుకుని ఈ వివరాలు వెల్లడించారు. ఈ జాబితాలో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ప్రథమ స్థానంలో నిలిచారు. ఆయన సగటున కేవలం 2.49 గంటల్లోనే ఫైళ్లను పరిష్కరించడం విశేషం. ఆయన తర్వాత మంత్రి రామానాయుడు 7.37 గంటలతో రెండో స్థానంలో, టీజీ భరత్ 10.54 గంటలతో మూడో స్థానంలో ఉన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సాయిప్రసాద్ పెద్ద సంఖ్యలో ఫైళ్లు వచ్చినా, సగటున 10 గంటల వ్యవధిలోనే పరిష్కరించడం పట్ల సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా ప్రశంసించారు. అదే సమయంలో కొందరు మంత్రులు ఫైళ్ల పరిష్కారంలో వెనుకబడినట్లు ఈ నివేదిక వెల్లడించింది. బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత ఫైళ్లను క్లియర్ చేయడానికి సగటున 13 రోజుల సమయం తీసుకుంటూ జాబితాలో చివరి స్థానంలో నిలిచారు. ఆమె కంటే ముందు మంత్రి పయ్యావుల కేశవ్ 9 రోజుల 14 గంటలతో, మంత్రి కొల్లు రవీంద్ర 6 రోజుల 7 గంటలతో చివరి మూడు స్థానాల్లో ఉన్నారు.అయితే, ఈ ర్యాంకుల ప్రకటనపై ప్రతిపక్షాలు అనవసర రాజకీయం చేస్తున్నాయని భావించిన ముఖ్యమంత్రి, భవిష్యత్తులో మంత్రుల పనితీరుకు సంబంధించిన ర్యాంకులను బహిరంగంగా వెల్లడించవద్దని అధికారులకు సూచించినట్లు సమాచారం. పనితీరు మెరుగుపరుచుకోవడంపై అంతర్గతంగా దృష్టి సారించాలని, బహిరంగ విమర్శలకు ఆస్కారం ఇవ్వకూడదని ఆయన వ్యాఖ్యానించినట్లు తెలిసింది.

## విద్య వారోత్సవాలను విజయవంతం చేయాలి.

**డిప్యూటీ కలెక్టర్ వెంకారెడ్డి భాస్కరరావు**

**జిల్లా సివిల్ సప్లై అధికారి రోజా రాణి**

**99 రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక**

**మే 11 నుంచి 17 వరకు నిర్వహించే విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలని**

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు**





**యాదాద్రి భువనగిరి, మే 09 (తొలి వార్త) జిల్లా ప్రతినిధి :** 99 రోజుల ప్రత్యేక ప్రణాళిక విద్యా వారోత్సవాలు, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ, జనగణన స్వీయ విధానం, ఫార్మర్ రిజిస్ట్రీ, తదితర అంశాలపై సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు హైదరాబాదు నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించి, సమీక్షించారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. అగ్రి స్టాక్ ఫార్మర్స్ రిజిస్ట్రీ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని, ఇంకా నమోదు చేయించుకోని రైతులు త్వరితగతిన తమ వివరాలను నమోదు చేసుకునేలా చూడాలని సూచించారుఫార్మర్స్ రిజిస్ట్రీ అనేది రైతులకు ప్రభుత్వ ఓపథకాల లబ్ధి నేరుగా ఓఅందించేందుకు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. జనగణనలో భాగంగా స్వీయ గణన విధానం అత్యంత ప్రాధాన్యతతో జాగ్రత్తగా నిర్వహించాలని, ప్రతి ఒక్కరూ స్వీయ గణన ప్రక్రియలో పాల్గొని, ఖచ్చితమైన వివరాలు నమోదు చేసే విధంగా ఓచర్యలు తీసుకోవాలని సూచించారు.ధాన్యం కొనుగోళ్లపై హమాలీలు, రవాణా, బస్తాల నిల్వలు, ఓపీఎంఎస్ నమోదు, తాడిపత్రిలు వంటి వాటిపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, అలాగే రైతులకు చెల్లింపులు త్వరితగతిన వారి బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేలా తగిన విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.విద్యా ప్రమాణాలు మెరుగుపరచడానికి 99 రోజుల విద్యా కార్యాచరణ ప్రణాళికను మే 11 నుంచి ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి ,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, సివిల్ సప్లై మేనేజర్ హరికృష్ణ, జిల్లా సివిల్ సప్లై అధికారి రోజా రాణి వ్యవసాయ అధికారి రమణారెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఒకసారి గెలిస్తే దశాబ్దాల పాటు అధికారం

**జ్యోతి బసు, మమతల మాదిరిగా సువేందుకూ సుదీర్ఘ పాలన సాధ్యమేనా?**

**లెఫ్ట్ ఫ్రంట్ 34 ఏళ్లు, మమతా బెనర్జీ 15 ఏళ్లు నిరంతరాయంగా పాలించిన వైనం**

**ప్రస్తుతం తొలి బీజేపీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన సువేందు అధికారికి అదే స్థిరత్వం లభిస్తుందా?**

**బలమైన కేడర్, భావోద్వేగ బంధం, బలహీన ప్రతిపక్షం బెంగాల్ సుదీర్ఘ పాలనకు కారణాలు**

**సువేందుకు కేంద్రం మద్దతు అనుకూలాంశం**

**పార్టీలో అంతర్గత సమన్వయం, పాలనపై దృష్టి సారించడం వంటి సవాళ్లు**



పశ్చిమ బెంగాల్ రాజకీయాలకు ఒక ప్రత్యేకత ఉంది. ఇక్కడి ప్రజలు తరచుగా తమ మనసు మార్చుకోరు. ప్రతి ఎన్నికకూ ప్రభుత్వాలను మార్చే రాష్ట్రాలకు భిన్నంగా, బెంగాల్ చారిత్రకంగా ఒక రాజకీయ శక్తికి లేదా ఒక ముఖ్యమంత్రి అభ్యర్థికి దశాబ్దాల పాటు అండగా నిలుస్తుంది. లెఫ్ట్ ఫ్రంట్ 34 ఏళ్ల సుదీర్ఘ పాలన నుంచి మమతా బెనర్జీ 15 ఏళ్ల నిరంతరాయ పాలన వరకు, ఈ రాష్ట్రం మార్పు కంటే స్థిరత్వానికే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చింది. ఇప్పుడు పశ్చిమ బెంగాల్ తొలి బీజేపీ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో జ్యోతి బసు, బుద్ధదేవ్ భట్టాచార్జీ, మమతా బెనర్జీ వంటి వారికి లభించిన రాజకీయ స్థిరత్వం ఆయనకూ లభిస్తుందా? అన్న చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది.గడిచిన ఐదు దశాబ్దాల బెంగాల్ రాజకీయ చరిత్రను పరిశీలిస్తే, కేవలం ముగ్గురు ముఖ్యమంత్రులే రాష్ట్రాన్ని ఎక్కువ కాలం పాలించారు. ఇది భారత రాజకీయాల్లో అసాధారణమైన విషయం. 1977 నుంచి 2011 వరకు ఏకధాటిగా 34 సంవత్సరాలు లెఫ్ట్ ఫ్రంట్ అధికారంలో కొనసాగగా, అందులో జ్యోతి బసు ఒక్కరే 23 ఏళ్లకు పైగా సీఎంగా ఉన్నారు. ఆ తర్వాత 2011 నుంచి 2026 వరకు మమతా బెనర్జీ వరుసగా మూడు పర్యాయాలు విజయం సాధించి 15 ఏళ్ల పాటు తన పాలనను సాగించారు. కర్ణాటక, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో తరచుగా నాయకత్వ మార్పులు, సంకీర్ణ ప్రభుత్వాల అస్థిరత్వం కనిపిస్తుంటే, బెంగాల్ మాత్రం దీనికి పూర్తి భిన్నంగా నిలిచింది.బెంగాల్ ఈ రాజకీయ ధోరణికి అనేక కారణాలున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. ఇందులో అత్యంత ముఖ్యమైనది బలమైన కేడర్ ఆధారిత రాజకీయాలు. గతంలో సీపీఎం, ఆ తర్వాత తృణమూల్ కాంగ్రెస్.. రెండు పార్టీలూ బూత్ స్థాయి నుంచి ప్రజల దైనందిన జీవితంలో భాగమయ్యేలా తమ సంస్థాగత నిర్మాణాలను పటిష్ఠం చేసుకున్నాయి. అలాగే, కేవలం లావాదేవీ రాజకీయాల కంటే బెంగాల్ ఓటర్లు సైద్ధాంతిక లేదా భావోద్వేగ అంశాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. వామపక్షాలు వర్గ రాజకీయాలు, భూ సంస్కరణలతో ప్రజలకు దగ్గరవగా, టీఎంసీ బెంగాలీ ప్రాంతీయ అస్తిత్వం, సంక్షేమ పథకాలతో ప్రజల మనసు గెలుచుకుంది. ఒకసారి ఒక రాజకీయ భావజాలానికి మానసికంగా దగ్గరైన తర్వాత, ఓటర్లు ఏళ్ల తరబడి దానికే కట్టుబడి ఉంటారు. బలహీనమైన ప్రతిపక్షం కూడా అధికార పార్టీల సుదీర్ఘ పాలనకు పరోక్షంగా దోహదపడింది.ఈ ప్రశ్నకు అవును, కాదు అని రెండు రకాల సమాధానాలు వినిపిస్తున్నాయి. టీఎంసీలో కీలక నేతగా పనిచేసిన అనుభవంతో సువేందు అధికారికి క్షేత్రస్థాయిపై గట్టి పట్టుంది. బలమైన ప్రజాదరణ ఉన్న నాయకుడిగా పేరుంది. అన్నింటికీ మించి పూర్తి మెజారిటీతో కేంద్రంలో అధికారంలో ఉన్న ఒక జాతీయ పార్టీ (బీజేపీ) బెంగాల్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఇదే తొలిసారి. బీజేపీ కూడా పాత పార్టీల తరహాలో క్షేత్రస్థాయిలో సంస్థాగత నిర్మాణాన్ని పటిష్ఠం చేసుకుంటే, బెంగాల్ ప్రజల "స్థిరత్వ" మనస్తత్వం సువేందుకు కూడా అనుకూలంగా మారవచ్చు.అయితే, ఆయన ముందు సవాళ్లు కూడా అదే స్థాయిలో ఉన్నాయి. ప్రతిపక్షంగా దూకుడుగా వ్యవహరించిన బీజేపీ, ఇప్పుడు పాలనపై దృష్టి సారించాల్సి ఉంటుంది. ఇది ఆ పార్టీకి కొత్త అనుభవం. పార్టీలో పాత కార్యకర్తలు, టీఎంసీ నుంచి వచ్చిన కొత్త నేతల మధ్య సమన్వయం సాధించడం అతిపెద్ద సవాలు. అన్నింటికీ మించి, జ్యోతి బసు లేదా మమతా బెనర్జీకి వారి శిఖరాగ్ర దశలో ఉన్నంతటి తిరుగులేని భావోద్వేగ ఆధిపత్యం, ప్రజాకర్షణ సువేందు అధికారికి ఇంకా లభించలేదు. మొత్తం మీద, బెంగాల్ సుదీర్ఘ రాజకీయ స్థిరత్వ సంప్రదాయాన్ని అందిపుచ్చుకునే అవకాశం సువేందుకు ఉన్నప్పటికీ, ఆయన ప్రయాణం గత నాయకుల కంటే భిన్నమైనది, సవాళ్లతో కూడుకున్నది. ఈ సవాళ్లను అధిగమించగలిగితేనే ఆయన కూడా సుదీర్ఘకాలం పాలన సాగించే అవకాశం ఉంటుంది.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి





**భువనగిరి టౌన్ మే 9 తొలి వార్త) :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని ప్రగతి నగర్ వార్డులో ఈరోజు నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన గృహప్రవేశం చేసిన లబ్ధిదారులు శ్రీమతి ముదిగొండ మమత, శ్రీమతి గుంజ మానసలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, అర్హులైన ప్రతి కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఎన్నో కుటుంబాలకు శాశ్వత నివాస సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్తామని తెలియజేశారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేసి తమ సొంతింటి కలను నిజం చేసినందుకు లబ్ధిదారులు ఎమ్మె ల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తీ, మున్సిపల్ వైస్ ఛైర్పర్సన్ పోతంశెట్టి మంజుల –వెంకటేశ్వర్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, కౌన్సిలర్లు,స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తమిళనాడులో రాజకీయ గందరగోళం



సుమారు మూడు దశాబ్దాల క్రితం నాటి ఒక పార్లమెంట్ ప్రసంగం ఇప్పుడు సోషల్ మీడియాలో మళ్లీ వైరల్ అవుతోంది. బీజేపీ దివంగత నేత ప్రమోద్ మహాజన్ 1997లో లోక్‌సభలో చేసిన చమత్కారభరితమైన, చురకలతో కూడిన ఈ ప్రసంగం.. ప్రస్తుత తమిళనాడు రాజకీయ పరిస్థితులకు అద్దం పట్టడంతో నెటిజన్లు దాన్ని గుర్తుచేసుకుంటున్నారు.ప్రస్తుతం తమిళనాడులో హంగ్ అసెంబ్లీ ఏర్పడింది. అక్కడ అతిపెద్ద పార్టీగా అవతరించిన విజయ్ టీవీకే ప్రభుత్వ ఏర్పాటుపై స్పష్టత లేదు. అక్కడ సమీకరణలు రోజురోజుకు మారుతుండటంతో ప్రభుత్వాన్ని ఎవరు ఏర్పాటు చేస్తారన్న దానిపై క్షణక్షణం ఉత్కంఠ పెరుగుతోంది. రెండుమూడు స్థానాల్లో ఉన్న డీఎంకే, అన్నాడీఎంకే కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు కూడా తెరవెనుక ప్రయత్నాలు జరుగుతున్నాయి. మరోవైపు, ఇటీవలి ఎన్నికల్లో అతిపెద్ద పార్టీగా టీవీకే అవతరించినప్పటికీ ప్రభుత్వ ఏర్పాటుకు ఆ పార్టీ అధినేత విజయ్‌ను గవర్నర్ ఆహ్వానించడం లేదు. విజయ్ ఇప్పటికి మూడుసార్లు గవర్నర్‌ను కలిసినా ఫలితం లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో ఇలాంటి వింత రాజకీయ పరిస్థితిపైనే ప్రమోద్ మహాజన్ అప్పట్లో తన ప్రసంగంలో వ్యంగ్యాస్త్రాలు సంధించారు.1997 ఏప్రిల్ 11న, అప్పటి ప్రధాని హెచ్.డి. దేవెగౌడ ప్రభుత్వంపై జరిగిన విశ్వాస పరీక్ష చర్చలో మహాజన్ మాట్లాడారు. సంకీర్ణ ప్రభుత్వంలోని వైరుధ్యాలను ఆయన ఓ ఉదాహరణతో వివరించారు. "నేను లోక్‌సభలో అతిపెద్ద పార్టీకి చెందిన సభ్యుడిని, కానీ ప్రతిపక్షంలో ఉన్నాను. రెండో అతిపెద్ద పార్టీ (కాంగ్రెస్) ప్రభుత్వంలో లేదు, కానీ బయటి నుంచి మద్దతిస్తోంది. మూడో అతిపెద్ద పార్టీ ప్రభుత్వంలో భాగస్వామి, కానీ మంత్రివర్గంలో లేదు. ఇక తన పార్టీలో ఏకైక సభ్యుడైన రామాకాంత్ ఖలాప్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నారు" అంటూ మహాజన్ చేసిన వ్యాఖ్యలు సభలో నవ్వులు పూయించాయి.బయటి నుంచి ఇచ్చే మద్దతును ఉద్దేశించి "ఒకరు నిచ్చెన పట్టుకుని, మీరు పైకి ఎక్కగానే దాన్ని లాగేయడం లాంటిది ఈ మద్దతు" అని ఆయన సెటైర్ వేశారు. దేవెగౌడ, కాంగ్రెస్ అధ్యక్షుడు సీతారాం కేసరి మధ్య బంధాన్ని "హనీమూన్ కూడా మొదలవకముందే విడాకులకు సిద్ధమైన పెళ్లి"గా అభివర్ణించారు.1996 ఎన్నికల్లో ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో, బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించినా వాజ్‌పేయి ప్రభుత్వం 13 రోజులకే పడిపోయింది. ఆ తర్వాత కాంగ్రెస్ మద్దతుతో యునైటెడ్ ఫ్రంట్.. దేవెగౌడ నేతృత్వంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. కొన్నాళ్లకే కాంగ్రెస్ మద్దతు ఉపసంహరించడంతో ఆ ప్రభుత్వం కూడా కూలిపోయింది. ప్రస్తుతం 2024 ఎన్నికల తర్వాత దేశంలో మళ్లీ సంకీర్ణ శకం మొదలైన నేపథ్యంలో, మహాజన్ ప్రసంగం మరోసారి ప్రాధాన్యం సంతరించుకుంది.

## సురమాంబ సమేత కంఠ మహేశ్వర స్వామి పండగలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**భువనగిరి రూరల్ మే 9 (తొలి వార్త) :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం చందుపట్ల గ్రామంలో ఘనంగా నిర్వహించిన సురమాంబ సమేత కంఠ మహేశ్వర స్వామి పండగలో భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే కు గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే గారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. గ్రామంలో సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్న ఈ పండుగ ఉత్సవాలు భక్తి, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక, సాంప్రదాయ కార్యక్రమాలు సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. పండుగలు ప్రజలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి పరస్పర అనుబంధాలను మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, నాయకులు, యువకులు, మహిళలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భార్యను గదిలో బంధించి.. అత్తపై అల్లుడి లైంగికదాడి

**కుమార్తె కాపురంలో గొడవలు.. సర్దిచెప్పేందుకు వచ్చిన తల్లి**

**భార్యను గదిలో బంధించి దారుణానికి ఒడిగట్టిన నిందితుడు**

**నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన పోలీసులు**



సంగారెడ్డి జిల్లాలో దారుణ ఘటన చోటుచేసుకుంది. భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతుండటంతో సర్దిచెప్పడానికి వచ్చిన అత్తపైనే అల్లుడు లైంగికదాడికి పాల్పడ్డాడు. భార్యను గదిలో నిర్బంధించి ఈ అమానుషానికి ఒడిగట్టాడు. వట్‌పల్లి మండలం ఖదీరాబాద్‌లో బుధవారం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖదీరాబాద్ గ్రామానికి చెందిన దంపతుల మధ్య కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. భర్త రోజూ మద్యం తాగి వచ్చి గొడవ పడుతున్నాడని భార్య తన తల్లికి మొరపెట్టుకుంది. దీంతో వారికి సర్దిచెప్పేందుకు తల్లి ఈ నెల 6న కుమార్తె ఇంటికి వచ్చింది. ఆ రోజు కూడా అల్లుడు మద్యం సేవించి భార్యతో గొడవ పడ్డాడు.ఈ క్రమంలో అత్త అడ్డుకోవడంతో ఆగ్రహానికి గురైన నిందితుడు, ముందుగా భార్యను ఒక గదిలో బంధించాడు. ఆ తర్వాత అత్తను మరో గదిలోకి తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. బాధితుల ఫిర్యాదుతో జోగిపేట పోలీసులు కేసు నమోదు చేశారు. శుక్రవారం నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ అనిల్‌కుమార్ తెలిపారు.

# మెదడుకు మైక్రాన్ చికిత్స మరింత డీప్?గా పరిశోధనలు!

## మెదడుకు మైక్రాన్ చికిత్స

## మరింత డీప్?గా పరిశోధనలు!

## కీలక రీసెర్చ్? చేస్తున్న ఐఐటీ మద్రాస్?లోని ఎస్?జీబీసీ విభాగం

బ్రెయిన్? చికిత్సలో భారీ మార్పులకు అవకాశాలున్నాయంటున్న నిపుణులు

మానవ శరీరంలోని గుండె, కళ్లను అత్యంత సూక్ష్మస్థాయిలోనూ వైద్యులు చూడగలుగుతున్నారు. చికిత్సలు చేస్తున్నారు. మరి, మెదడును అంతే సూక్ష్మ స్థాయిలో చూడగలుగుతున్నారా? అంటే, లేదనే సమాధానమే వస్తోంది. కపాలంలో ఉండే ఈ భాగంపై ఇప్పటి వరకూ విస్తృతస్థాయి సూక్ష్మ పరిశోధనలు లేవు. ఈ నేపథ్యంలోనే ఐఐటీ మద్రాసు ఈ అంశాన్ని సవాల్?గా తీసుకుని పరిశోధనలు సాగిస్తూ, పురోగతి సాధిస్తోంది. ఈ క్రమంలో మెదడు లోపలి భాగాల్లోని కణజాలాల అమరిక, ప్రవర్తనపై ఐఐటీ మద్రాస్ చేసిన పరిశోధనలు ఏం చెబుతున్నాయో ఇప్పుడు తెలుసుకుందాం!

ఐఐటీ మద్రాస్?లోని సుధా గోపాలకృష్ణన్ బ్రెయిన్ సెంటర్(ఎస్?జీబీసీ) కీలక పరిశోధనల దిశగా అడుగులు వేస్తోంది. మెదడు లోపలి పొరల్లో కణజాల ఆకృతి ఎలా ఉంది? సాధారణ వ్యక్తుల్లో, జబ్బుపడిన వారిలో కనిపించే మార్పులేంటనేది అత్యంత సూక్ష్మంగా పరిశీలన చేస్తున్నారు. 3డీ ఇమేజీల్ని తీస్తున్నారు. అమెరికాకు చెందిన పరిశోధకులతోపాటు వేలూరు క్రిస్టియన్ మెడికల్ కాలేజీ, బెంగళూరు నిమ్?హాన్స్, చెన్నై సవిత మెడికల్ కాలేజీ, మెడిస్కాన్ తదితర సంస్థలతో కలిసి ఈ పరిశోధనల్ని విస్తృతం చేశారు.

బహుళభాషా నైపుణ్యంతో మెదడుకెంతో మేలు!

తాజా పరిశోధనలో కీలక విషయాలు!

450 బ్రెయిన్ల సేకరణ : ఎస్?జీబీసీ పరిశోధకుల ప్రకారం.. ప్రస్తుతం మెదడులోని భాగాన్ని ఎంఆర్?ఐ ద్వారా చూడగలుగుతున్నారు. ఇందులో మిల్లీమీటర్ల స్థాయి వరకే చూడొచ్చు. మెదడులోని కణజాలాల్ని బాగా చూడాలంటే మైక్రాన్ల సైజుకు వెళ్లాలి. ఒక్కో కణజాలం 5-10 మైక్రాన్లు ఉంటుంది. అంటే, మానవుని వెంట్రుకలో 5-10వ వంతు. ఆ స్థాయిలో కణజాలాన్ని, అందులోని మార్పుల్ని వైద్యులు చూడగలిగినప్పుడే మెదడుకు కచ్చితమైన చికిత్స ఇవ్వగలరని నిపుణులు చెబుతున్నారు. ఇందుకోసమే ఎస్?జీబీసీలో అధునాతన యంత్రాలతో ఇమేజింగ్ వ్యవస్థ తెచ్చారు. దీనిపై ఇంజినీరింగ్, వైద్య, సాంకేతిక, ల్యాబొరేటరీ తదితర విభాగాలకు చెందిన నిపుణులు పనిచేస్తున్నారు. పరిశోధన కోసం ఇప్పటివరకు 450 మంది చనిపోయిన వారి మెదడుల్ని సేకరించారు. వీటిలో పిండం దశ నుంచి 60 ఏళ్ల వయసు వరకు ఉన్నాయి. వాటిని అధునాతన యంత్రాల్లో నిల్వ ఉంచి సూక్ష్మంగా పరిశోధిస్తున్నారు.న్యూరాలజీ, అనుబంధ విభాగాలకు సంబంధించి ఇదో కీలక పరిశోధన. మెదడును మరింత క్షుణ్ణంగా చూడగలిగితే వైద్యంలో అద్భుతాలు జరగొచ్చు. మా పరిశోధన ద్వారా భవిష్యత్తులో వైద్యవిధానాల్లో పెనుమార్పులు రావడానికి



అవకాశాలున్నాయి. కొత్త ఔషధాల ఉత్పత్తికి ఆస్కారముంది. ఫలితంగా కొన్ని కోట్ల మందికి మంచి జరగొచ్చు. వాణిజ్యపరంగా కొత్త మార్గాలు తెరచుకోవడంతోపాటు బ్రెయిన్ ఇమేజింగ్?లో డేటా సెట్స్ అనలైజర్లు పెరగడంతో పాటు మెదడుపై క్లినికల్ ట్రయల్స్ జరిగేందుకు ఊతమిస్తుంది - ప్రొఫెసర్ మోహనశంకర్ శివప్రకాశం, ఎస్?జీబీసీ హెడ్

వ్యాధిగ్రస్తుల్లో ఎలా ఉంది? : ఈ పరిశోధనల్లో భాగంగా తల్లి గర్భంలో ఉన్న పిండం మెదడు లోపలి భాగాలు వివిధ వారాల్లో ఎలా ఉంటాయనేది సూక్ష్మంగా కణజాలస్థాయిలో 3డీ మ్యాపుల్ని ఈ ఏడాది విడుదల చేశారు. ఈ ప్రయత్నం ప్రపంచంలోనే తొలిసారి అని అక్కడి పరిశోధకులు చెబుతున్నారు. ప్రస్తుతం పుట్టిన బిడ్డ నుంచి పెద్ద వయసుల వారి వరకు మెదడు లోపలి భాగాలకు 3డీ ఇమేజీల్ని తీస్తున్నారు. సాధారణ వ్యక్తుల్లో కణజాల స్థాయిలో మెదడు ఎలా ఉంది? రేబిస్, కొవిడ్, అల్జీమర్స్ వంటి వ్యాధులున్న వారిలో మెదడు కణజాలస్థాయిలో వచ్చిన మార్పులేంటి? అనే విషయాలు అంచనా వేస్తున్నారు. వచ్చే ఏడాది ఈ ఫలితాల్ని విడుదల చేసేందుకు ముందుకెళ్తున్నారుడేటా దాచే రహస్యం కోసం : ఒక మనిషి మెదడు సుమారు 2.5 పెటాబైట్స్ (పీబీ) మెమరీ సామర్థ్యం కలిగి ఉంటుందని అంచనా. అంటే.. 2.5 కోట్ల గిగాబైట్ల మెమరీ. ఇంత డేటాను మెదడు ఎలా దాచుకోగలుగుతోంది? మనిషి మెదడులోని అమరిక దీనికి ఎలా సహకరిస్తోందనేది ఎస్?జీబీసీ చేస్తున్న మరో ఆసక్తికర పరిశోధన. ఈ పరిశోధనల తర్వాత అతితక్కువ స్థలంలో ఎక్కువ స్టోరేజీ సాంకేతికతపై దృష్టి సారించే అవకాశాలున్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇందులో వేగవంతమైన ఫలితాల్ని చూసేందుకు కృత్రిమమేధ సాంకేతికతనూ వాడుతున్నారు.

ఇక్కడ మీకు అందించిన సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది

# ఇంట్లోనే బీపీ, షుగర్ చెక్ చేసుకుంటున్నారా?

## ఈ జాగ్రత్తలు పాటించాలట!

## బీపీ, షుగర్ రీడింగ్స్?లో తేడాలొస్తాయంటున్న నిపుణులు

## చెక్? చేసుకోవడానికి పద్ధతులుంటాయట





బీపీ, డయాబెటిస్ శరీరంలో నిశ్శబ్ధంగా విధ్వంసం సృష్టిస్తాయి. ఒక్కసారి ఇవి నిర్ధారణ అయ్యిందంటే చాలు! జీవనశైలి, ఆహారపు అలవాట్లు మార్పులతోపాటు రోజూ వ్యాయామం చేస్తుంటారు. బీపీ, డయాబెటిస్, బరువు చూసుకునే డిజిటల్ పరికరాలు కూడా ఇంట్లోనే పెట్టుకుంటారు. వీటితో తరచూ కొలతలు చూసుకుంటారు. ఈ క్రమంలో కొన్ని సార్లు రీడింగ్?లో మార్పులు వస్తుంటాయి. దీంతో చాలామంది ఆందోళనకు గురవుతుంటారు. ఇలా చూసుకోవడం మంచిదైనా, అతి పనికిరాదంటున్నారు నిపుణులు. తరచూ కొలతలు చూసుకోవడం, ఒకట్రెండు పాయింట్లు అటూ ఇటూ అయితే ఆందోళన పడడం మంచిది కాదని చెబుతున్నారు. మరి, ఇంట్లోనే షుగర్ లెవల్స్, బీపీలను ఎలా చెక్ చేసుకోవాలనో ఇప్పుడు తెలుసుకుందాం!ఇంట్లోనే బీపీ చూసుకుంటున్నారా : బీపీ చెక్ చేసుకునే డిజిటల్ బీపీ మానిటర్ ఇప్పుడు ప్రతి ఇంట్లోనూ ఉంటోంది. అయితే, దాన్ని వాడడంలో కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే, లెక్కల్లో తేడా రాకుండా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.దుస్తులపై బీపీ కఫ్ కట్టడం వల్ల రక్తపోటు సిస్టాలిక్/డయస్టాలిక్ యూనిట్లలో తేడా వస్తుందని చెబుతున్నారు.బీపీ చూసుకునే ముందు కొన్ని నిమిషాలపాటు ప్రశాంతంగా ఉండాలని, చెకింగ్ సమయంలో మాట్లాడినా 10 యూనిట్ల వరకు తేడా వస్తుందని పేర్కొంటున్నారు.చేతిని గుండెకు సమాంతరంగా ఉంచుకోవాలని, కూర్చొనే భంగిమ సక్రమంగా లేకున్నా సరే, అంకెలు మారిపోతాయని హెచ్చరిస్తున్నారు.ఆహారం తీసుకున్న 30 నిమిషాలలోపు రక్తపోటు కొలవకూడదని అధ్యయనం పేర్కొంది. ఆల్కహాల్, ధూమపానం, కెఫిన్?లకు దూరంగా ఉండాలని తెలిపింది.వ్యాయామం, డ్రైవింగ్, స్నానం చేసిన వెంటనే బీపీ చెక్ చేసుకుంటే ఎక్కువగా చూపుతుందంటున్నారు.కచ్చితమైన బీపీ రీడింగ్ తెలుసుకునేందుకు కనీసం నిమిషం తేడాతో మూడుసార్లు బీపీని కొలవాలని పేర్కొంది. మూడు రీడింగ్?ల సగటు లెక్కించాలని చెబుతోందిచెక్ చేసుకోవడానికి ముందు కనీసం 5 నిమిషాల పాటు విశ్రాంతి తీసుకోవాలంటున్నారు నిపుణులు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలకు దూరంగా ఉండాలని చెబుతున్నారు. నిద్ర సక్రమంగా లేకపోయినా బీపీ తేడా చూపుతుందని పేర్కొంటున్నారు.


# క్యాల్షియం మాత్రలతో కిడ్నీలో రాళ్లు వస్తాయా?

## నిపుణులు ఏమంటున్నారంటే!

## ఎముకలు ఆరోగ్యంగా ఉండాలంటే తగినంత క్యాల్షియం తప్పనిసరి

## మరి క్యాల్షియం ట్యాబ్లెట్లు వాడితో కిడ్నీలో రాళ్లు వస్తాయనేది నిజమేనా?

ఎముకల నిర్మాణానికి, కండరాలను చురుగ్గా ఉంచడంలో, నాడీ వ్యవస్థ పనితీరును మెరుగుపరచడంలో క్యాల్షియం పాత్ర అపారమైనది. అందుకే రోజుకు తగిన మొత్తంలో క్యాల్షియం తీసుకోవాలని సూచిస్తుంటారు నిపుణులు. అయితే శరీరానికి అవసరమయ్యే క్యాల్షియంను ఆహారం రూపంలో పొందలేని వారు సప్లిమెంట్స్? వాడుతుంటారు. అయితే ఈ క్రమంలోనే ఈ మాత్రలు వాడటం వల్ల కిడ్నీల్లో రాళ్లు ఏర్పడతాయనే భయంతో కొద్దిమంది వాటిని దూరం పెడుతుంటారు. అసలు ఇది నిజమేనా? కిడ్నీల్లో రాళ్లు ఎందుకు ఏర్పడతాయి? దీనిపై నిపుణులు ఏమంటున్నారో ఇప్పుడు చూద్దాం.



కిడ్నీలో రాళ్లు ఎలా ఏర్పడతాయి : రక్తంలోని మలినాలను వడగట్టడంలోనూ, శరీరంలోని ఆమ్ల, క్షార స్థాయిని నియంత్రించడంలోనూ కిడ్నీలది కీలక పాత్ర. అయితే కిడ్నీల్లో రాళ్లు ఏర్పడానికి అనేక కారణాలు ఉన్నాయని.. మరీ ముఖ్యంగా నీళ్లు తక్కువగా తాగుతున్నప్పుడు, మాంసాహారం అధికంగా తింటున్నప్పుడు, స్టెరాయిడ్?లను ఎక్కువ మోతాదులో తీసుకున్నప్పుడు ఈ సమస్య ఎక్కువవుతుందని చెబుతున్నారు. అలాగే శరీరంలో విటమిన్ బి6, సి లోపం ఉన్నప్పుడు, విటమిన్ డి అధికంగా ఉన్నప్పుడు, మద్యం ఎక్కువగా తాగే అలవాటు ఉన్నప్పుడు కిడ్నీలో రాళ్లు వచ్చే అవకాశాలు అధికంగా ఉంటాయని వివరిస్తున్నారు. అంతేకాకుండా, వ్యాయామం చేయకపోయినా, ఒబెసిటీ ఉన్నా,డయాబెటిస్?తో బాధపడుతున్నవారికీ కిడ్నీల్లో రాళ్లు ఏర్పడతాయని అంటున్నారు. **డయాలసిస్ చేయించుకుంటున్నారా? ఏవి తినాలో? ఏవి తినకూడదో తెలుసా!**

అపోహ మాత్రమే : క్యాల్షియం మాత్రలు వేసుకుంటే కిడ్నీ రాళ్లు ఏర్పడతాయని కొందరు భావిస్తుంటారు. అయితే ఇది కేవలం అపోహే అంటున్నారు సీనియర్ యూరాలజిస్ట్ డా. కె. సుబ్రహ్మణ్యం. అవసరమైనప్పుడు క్యాల్షియం మాత్రలు వేసుకోవటం తప్పనిసరని చెబుతున్నారు. లేకపోతే ఎముకలు బలహీనమై తేలికగా విరిగే ప్రమాదముంటుందని హెచ్చరిస్తున్నారు. సాధారణంగా ఎముక క్షీణించినప్పుడు (ఆస్టియోపీనియా), ఎముక గుల్లబారినప్పుడు (ఆస్టియోపోరోసిస్), ఎముక శస్త్రచికిత్సల వంటి సందర్భాల్లో నిపుణులు క్యాల్షియం మాత్రలు సూచిస్తుంటారు. ముఖ్యంగా వృద్ధులు, నెలసరి నిలిచిన మహిళల్లో ఎముకలు బలంగా ఉండటానికివి అత్యవసరమని పేర్కొంటున్నారు. అయితే కొందరు వీటితో కిడ్నీల్లో రాళ్లు ఏర్పడతాయని వేసుకోవటం మానేస్తున్నారని తెలియజేస్తున్నారు. కిడ్నీ రాళ్లు చాలా వరకూ క్యాల్షియంతో కూడుకున్నవి కావటం వల్ల ఈ అపోహకు గురవుతుంటారని.. నిజానికి క్యాల్షియం మాత్రలతో కిడ్నీలో రాళ్లేమీ ఏర్పడవంటున్నారు."మందుల్లోని క్యాల్షియం రక్తంలో కలిసి ఎముకల్లోకి చేరుతుంది. కొంత మూత్రం ద్వారా బయటకు పోతుంది. ఇది ఎలాంటి ఇబ్బంది కలిగించదు. అయితే, ఇప్పటికే కిడ్నీ రాళ్లు ఏర్పడే అవకాశం ఉన్నవారు మాత్రం కాస్త జాగ్రత్తగా ఉండాలి. వీరికి మూత్రంలోకి చేరుకున్న క్యాల్షియం, మూత్రపిండాల్లో పోగుపడి రాళ్లు ఏర్పడే అవకాశం పెరగొచ్చు. ఇలాంటి వారు మందుల కన్నా పాలు, పెరుగు, చీజ్, రాగుల లాంటి ఆహార పదార్థాల ద్వారా క్యాల్షియం లభించేలా చూసుకోవటం మంచిది"- డా.కె. సుబ్రహ్మణ్యం, సీనియర్ యూరాలజిస్ట్

నీరు ఎక్కువగా : ఒకవేళ క్యాల్షియం మందులు తప్పనిసరిగా వేసుకోవాల్సి వస్తే కాస్త ఎక్కువగా నీరు తాగాలంటున్నారు. అలాగే, విటమిన్ డి తగినంత లభించేలా చూసుకోవాలని పేర్కొంటున్నారు. ఇది శరీరం క్యాల్షియాన్ని సంగ్రహించుకోవటానికి తోడ్పడుతుందని పేర్కొంటున్నారు. దీంతో మూత్రంలో క్యాల్షియం పోగుపడకుండా చూసుకోవచ్చని తెలియజేస్తున్నారు. రాళ్లు ఏర్పడే స్వభావం లేనివారికైతే మాత్రలతో ఎలాంటి ఇబ్బందీ ఉండదని చెబుతున్నారు. కాకపోతే భోజనం చేసిన వెంటనే లేదా భోజనంతో పాటు క్యాల్షియం మాత్రలు వేసుకోవటం, కాస్త ఎక్కువ నీరు తాగటం మంచిదని సూచిస్తున్నారు.ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. కానీ, వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## బ్లాక్?కాఫీ'గుండె'కుమంచిదేనా?

# అధ్యయనాలు ఏం చెబుతున్నాయంటే!

## బ్లాక్ కాఫీతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు

## మితంగా తీసుకోవాలంటున్న నిపుణులు!



ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రజాదరణ పొందిన పానీయాలలో బ్లాక్ కాఫీ ఒకటి. పాలు, చక్కెర లేకుండా తయారుచేసే ఈ పానీయం గుండె ఆరోగ్యానికి మంచిదా? కాదా? అనే సందేహం చాలామందిలో ఉంటుంది. పరిమితంగా తీసుకుంటే ఇది మెటబాలిజం పెంచడానికి, ఆకలిని తగ్గించడానికి సహాయపడుతుందంటున్నారు నిపుణులు. కానీ, కొందరిలో దుష్ప్రభావాలు కూడా ఉండవచ్చని హెచ్చరిస్తున్నారు. మరి, అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం!గుండెపై తక్షణ ప్రభావాలు : కొంతమందిలో బ్లాక్ కాఫీలోని కెఫీన్ ఒక ఉత్తేజితంలా పనిచేసి, రక్తపోటు, హృదయ స్పందన రేటును తాత్కాలికంగా పెంచుతుందంటున్నారు నిపుణులు. రోజూ కాఫీ తాగని వారిలో ఈ ప్రభావం ఎక్కువగా కనిపిస్తుందని చెబుతున్నారు. కెఫిన్ తాగడం వల్ల నోరాడ్రినలిన్, నోర్?పైన్?ఫ్రైన్ విడుదల అవుతుంది, ఇది కొంతమంది వ్యక్తులలో హృదయ స్పందన రేటు, రక్తపోటును పెంచుతుందని అధ్యయనం పేర్కొంది.

చలికాలంలో "గుండెపోటు"కు కారణాలివే!

వైద్య నిపుణులు ఏం చెప్తున్నారంటే!

దీర్ఘకాలిక ప్రభావాలు : బ్లాక్? కాఫీలో ఉండే పాలీఫెనాల్స్, యాంటీఆక్సిడెంట్లు శరీరంలో వేడిని ఉత్పత్తి చేసి (%ష్త్రవతీఎశీస్త్రవఅవ-ంఱం%), శక్తి వినియోగాన్ని పెంచి బరువు తగ్గడానికి తోడ్పడతాయంటున్నారు నిపుణులు. గుండె ఆరోగ్యం : రోజుకు 2-3 కప్పుల బ్లాక్ కాఫీ తాగడం వల్ల దీర్ఘకాలంలో గుండె వైఫల్యం, స్ట్రోక్, కొరోనరీ ఆర్టరీ వ్యాధుల ముప్పు తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు.గుండె ఆరోగ్యంపై సానుకూల ప్రభావం : మితంగా తాగడం వల్ల రక్తపోటు, గుండె వైఫల్యం, గుండె లయ తప్పడం (ఏట్రియల్ ఫిబ్రిలేషన్)వంటి సమస్యలు తగ్గుతాయని అధ్యయనం పేర్కొంది. బ్లాక్? కాఫీలోని యాంటీ ఆక్సిడెంట్లు మంటను తగ్గించి, రక్తనాళాల పనితీరును మెరుగుపరుస్తాయంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో మీకు అధిక రక్తపోటు లేకపోతే, రోజుకు 400 మిల్లీగ్రాములు కెఫీన్ తీసుకోవడం చాలా మంది పెద్దలకు సురక్షితమనిఅధ్యయనం పేర్కొంది.బ్లాక్ కాఫీ వల్ల గుండె ఆరోగ్యంతో పాటు మెదడు చురుకుగా ఉంటుంది. ఇందులో ఉన్న యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్?ఫ్లమేటరీ అనేవి బరువు నియంత్రణలో ఉంటుంది. రోజుకు కనీసం 80 మి.గ్రా నుంచి 100 మి.గ్రా బ్లాక్ కాఫీని తీసుకోవడం అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. కానీ, పరిమితికి మించి తీసుకుంటే అనారోగ్య సమస్యలు వస్తాయి.

- శ్రావ్య, డైటీషియన్ప్రతికూల ప్రభావాలు : తీవ్రమైన అధిక రక్తపోటు (160/100 లేదా అంతకంటే ఎక్కువ) ఉన్నవారు.. రోజుకు రెండు లేదా అంతకంటే ఎక్కువ కప్పుల కాఫీ తాగడం వల్ల హృదయ సంబంధ వ్యాధుల వల్ల మరణించే ప్రమాదం రెట్టింపు కావచ్చని అమెరికన్ హార్ట్ అసోసియేషన్ అధ్యయనం హెచ్చరిస్తోంది. వడకట్టని లేదా ఉడకబెట్టిన కాఫీలో 'డైటెర్పెనెస్' అనే పదార్థాలు ఉంటాయని, ఇవి చెడు కొలెస్ట్రాల్ (%ూణూ%)ను పెంచుతాయంటున్నారు నిపుణులు.బ్లాక్ కాఫీని సురక్షితంగా తాగడం ఎలా? : ఆరోగ్యవంతులు రోజుకు 2 నుంచి 4 కప్పుల కాఫీ తాగడం సురక్షితమంటున్నారు నిపుణులు. కానీ, రక్తపోటు, గుండె సమస్యలు ఉన్నా లేదా గర్భవతి అయినా.. బ్లాక్ కాఫీ పరిమితి గురించి వైద్యుడిని సంప్రదించడం మంచిదని సూచిస్తున్నారు. సాధారణంగా ఆరోగ్యవంతులకు రోజుకు 400 మి.గ్రా కెఫీన్ గరిష్ట పరిమితిగా తీసుకోవాలని సలహా ఇస్తున్నారు. ఈ క్రమంలో చక్కెర, పాలు లేకుండా బ్లాక్ కాఫీని మితంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి, గుండెకు మేలు జరుగుతుందని పేర్కొంటున్నారు. ఇక్కడ మీకు అందించిన సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# ఆహారం ఎన్నిసార్లు నమలాలి?

## తినేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

## ఏదో ఒకటి తినేస్తామంటే కుదరదంటున్న నిపుణులు

## ఏం తింటున్నారో.. ఎలా తింటున్నారో తెలుసుకోవాలని సూచన!



ఏం తినాలో, ఎంత తినాలో, ఎప్పుడు తినాలో తెలియాలంటున్నారు నిపుణులు. ఆహారం ఎలా తినాలో కూడా తెలిస్తేనే ఆరోగ్యంగా ఉంటారట. కానీ.. నూటికి 90 మంది ఆహార సూత్రాల విషయంలో అలసత్వం వహిస్తున్నారని చెబుతున్నారు. అందుకే, భోజనం చేసేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో సూచిస్తున్నారు.ఎక్కడ కూర్చుంటున్నాం? : తినడంలో క్రమశిక్షణ చాలా అవసరం. ప్రస్తుతం చాలా మంది ఫోన్, టీవీ, ల్యాప్?టాప్ చూస్తూ, లేదంటే వేరే పని చేసుకుంటూ తింటున్నారు. ఇలా ఆదరాబాదరగా లాగించడం ఏ మాత్రం మంచిది కాదంటున్నారు. ఆహారాన్ని ప్రశాంతంగా, ఆస్వాదిస్తూ తినాలని చెబుతున్నారు. మన పూర్వీకులు నేల మీద కూర్చొని తినే వాళ్లు. తర్వాత పీట, ఆ తర్వాత డైనింగ్ టేబుల్, ఇప్పుడు నుంచొని తినడానికి అలవాటుపడ్డారు. ఇది ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు సూచిస్తున్నారు. నేల మీద కూర్చున్నప్పుడు ముద్ద నోట్లో పెట్టుకోవడానికి ముందుకు వంగినప్పుడు.. పొట్టపై కొంత ఒత్తిడిపడి తిన్నది సరిపోయిందా లేదా అనేది శరీరం చెప్పేస్తుందని తెలియజేస్తున్నారు. అలాగే, కింద కూర్చోవడం వల్ల కాళ్లపై ఒత్తిడి పడి పొట్టకు రక్త సరఫరా పెరుగుతుందని, జీర్ణశక్తి మెరగవుతుందని వివరిస్తున్నారు.

దిండ్లు, దుప్పట్లను సరిగా శుభ్రం చేయట్లేదా?

ఈ ఆరోగ్య సమస్యలు ఇబ్బంది పెట్టే అవకాశమట!

పొట్టను నింపేయొద్దు! :

జీర్ణాశయాన్ని మూడు భాగాలుగా భావించి రెండు భాగాలే ఆహారం తీసుకోవాలంటున్నారు నిపుణులు. మిగతాది ఖాళీగా ఉంచాలని సూచిస్తున్నారు.చాలామంది భోజనం చేసిన వెంటనే మళ్లీ ఏదో ఒక చిరుతిండి తింటారు. ఇలా చేయడం ఉడుకుతున్న అన్నంలో బియ్యం వేయడం లాంటిదని పేర్కొంటున్నారు.కొందరు అన్నం పూర్తిగా తిన్నాక ఒకేసారి నీళ్లు తాగుతుంటారు. దానికన్నా భోజనం చేసేటప్పుడు కొద్దికొద్దిగా నీళ్లు తాగడం మేలని సూచిస్తున్నారు.భోజనం చేసిన తర్వాత 3-4 గంటల విరామం ఇవ్వాలి. ఆ తర్వాతే మళ్లీ ఏదో ఒకటి తినాలని సలహా ఇస్తున్నారు.

రాత్రి భోజనాన్ని వీలైనంత త్వరగా ముగించాలని అంటున్నారు.

సమయానికి ఆకలి, దాహం, రుచి లేని తేన్పులు రావటం, మల విసర్జన సాఫీగా కావడం.. ఈ లక్షణాలన్నీ ఆహారం సరిగా జీర్ణమవుతోందనడానికి సూచనలని చెబుతున్నారు.మనలో ఎక్కువ మంది పెద్ద ప్లేట్?లో అన్నం పెట్టుకుని ఏదో ఓ మూల కొంచెం కూర వేసుకుంటాం. అలాకాకుండా



కంచాన్ని నాలుగు భాగాలు చేసుకోవాలి. 50% కూరగాయలు, ఆకుకూరలు, సలాడ్?లు ఉండాలి. మిగతా 25% ప్రొటీన్, 15% కార్బోహైడ్రేట్లు ఉండేలా చూసుకోవాలి. అప్పుడే, దాన్ని హెల్దీ ప్లేట్ అంటారు- వినీత మామిళ్ల, పోషకాహార నిపుణురాలుగు టుక్కుమనించొద్దు : ముద్ద పెట్టుకోగానే చాలామంది గుటుక్కున మింగుతారు. అలా కాకుండా కనీసం 15-20 సార్లు నమిలి మింగాలంటున్నారు నిపుణులు. అలాగని లెక్కపెట్టుకోలేవ ంనుకుంటే, ఆహారం ద్రవరూపంలోకి మారే దాకా నమలాలని చెబుతున్నారు. ఇలా చేస్తే సగం నోట్లోనే జీర్ణమయ్యి పొట్ట మీద భారం తగ్గుతుందని పేర్కొంటున్నారు. సరిగ్గా నమలకపోవడం వల్ల తిన్నది జీర్ణం కావడానికి చాలా సమయం పడుతుందని తెలియజేస్తున్నారు. కచ్చాపచ్చాగా నమిలిన ఆహారం ఎక్కువ సేపు కడుపులో ఉండటంతో పుల్లటి తేన్పులు, గ్యాస్ట్రిక్ సమస్యలు వస్తాయని హెచ్చరిస్తున్నారు. చాలా వేగంగా తినడం వల్ల అజీర్ణం, గుండెల్లో మంట కూడా వస్తుందని అధ్యయనం పేర్కొంది. వేగంగా తినడం వల్ల గాలి మింగడం జరుగుతుందని, దీనివల్ల ఉబ్బరం, గ్యాస్, అసౌకర్యం కలుగుతాయని పేర్కొంది. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య, మానసిక నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# అంతరిక్ష రంగంలో భారత్ సంచలనం



స్కైరూట్ ఏరోస్పేస్ సాధించిన ఆ అరుదైన ఘనత ఇదే!హైదరాబాద్‌కు చెందిన స్కైరూట్ ఏరోస్పేస్ భారత అంతరిక్ష రంగంలో సరికొత్త చరిత్ర సృష్టించింది. తాజా ఫండింగ్ రౌండ్‌లో ఈ స్టార్టప్ ఏకంగా 60 మిలియన్ డాలర్ల పెట్టుబడులను సేకరించింది. ఈ భారీ పెట్టుబడితో కంపెనీ విలువ 1.1 బిలియన్ డాలర్ల మార్కును దాటేసింది. దీంతో భారతదేశపు మొట్టమొదటి స్పేస్-టెక్ 'యూనికార్న్'గా స్కైరూట్ రికార్డు సృష్టించింది. దేశీయ ప్రైవేట్ అంతరిక్ష పరిశోధనల రంగంలో ఇది ఒక కీలక మలుపుగా నిలవనుంది. ఈ కొత్త నిధులతో కంపెనీ తన తయారీ, టెస్టింగ్ కేంద్రాలను మరింత విస్తరించనుంది. రాబోయే ఏళ్లలో మరిన్ని రాకెట్లను ప్రయోగించేందుకు ఈ వృద్ధి ఎంతో కీలకం. స్కైరూట్ రూపొందిస్తున్న వినూత్న రాకెట్ డిజైన్లను చూసి ఇన్వెస్టర్లు భారీగా పెట్టుబడులు పెడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా తక్కువ ఖర్చుతో రాకెట్ ప్రయోగ సేవలను అందించడమే ఈ సంస్థ లక్ష్యం. ఈ పరిణామంతో గ్లోబల్ స్పేస్ రేస్‌లో హైదరాబాద్ ఇప్పుడు ప్రధాన కేంద్రంగా మారింది. స్కైరూట్ ఏరోస్పేస్: స్పేస్-టెక్ యూనికార్న్‌గా అద్భుత విజయం ఈ ఫండింగ్ రౌండ్‌లో ప్రపంచ స్థాయి దిగ్గజ ఇన్వెస్టర్లు ఆసక్తి చూపారు. టెమాసెక్ వంటి సంస్థలు భారత అంతరిక్ష రంగంపై ఉన్న నమ్మకంతో భారీగా నిధులు సమకూర్చాయి. విక్రమ్ వంటి భారీ లాంచ్ వెహికల్స్ అభివృద్ధికి ఈ నిధులు తోడ్పడతాయి. అంతర్జాతీయ దిగ్గజ సంస్థలతో భారతీయ స్టార్టప్‌లు పోటీ పడగలవని ఈ పెట్టుబడులు నిరూపిస్తున్నాయి. అంతేకాకుండా, కంపెనీ దీర్ఘకాలిక వృద్ధికి ఇది ఒక భరోసాను ఇస్తుంది. 2022లో విక్రమ్-ఎస్ రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించి స్కైరూట్ ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. అంతరిక్షంలోకి దూసుకెళ్లిన భారత్ తొలి ప్రైవేట్ రాకెట్ ఇదే. ఈ మిషన్ విజయంతో తమ సాంకేతిక సామర్థ్యాన్ని ఈ స్టార్టప్ నిరూపించుకుంది. అప్పటి నుండి, ఈ టీమ్ అనేక అధునాతన ఇంజిన్ టెక్నాలజీలపై పనిచేస్తోంది. వీరి విజయం మరిన్ని టెక్ కంపెనీలు ఈ రంగంలోకి వచ్చేలా స్ఫూర్తినిస్తోంది.హైదరాబాద్ స్టార్టప్ ఎకోసిస్టమ్‌పై స్కైరూట్ ప్రభావం స్కైరూట్ సాధించిన ఈ విజయం తెలంగాణ ప్రభుత్వానికి కూడా ఒక పెద్ద గెలుపు లాంటిదే. హైదరాబాద్‌ను వరల్డ్ క్లాస్ టెక్నాలజీ హబ్‌గా మార్చాలన్న రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలకు ఇది నిదర్శనం. ఈ యూనికార్న్ హోదాతో వందలాది మంది ఇంజనీర్లకు హై-స్కిల్డ్ ఉద్యోగాలు లభిస్తాయి. రాకెట్ విడిభాగాలను సరఫరా చేసే అనేక స్థానిక చిన్న పరిశ్రమలకు కూడా దీనివల్ల మేలు జరుగుతుంది. ఇది మొత్తం పరిశ్రమకు అండగా నిలిచే బలమైన సప్లై చైన్‌ను సృష్టిస్తుంది. వివరాలు వివరాలు తాజా ఫండింగ్ ౮60 మిలియన్లు ప్రస్తుత విలువ ౮1.1 బిలియన్లు ప్రధాన కార్యాలయం హైదరాబాద్ రాకెట్ సిరీస్ విక్రమ్ అంతరిక్ష ప్రమాణాలకు అనుగుణంగా స్థానిక తయారీదారులు ఇప్పుడు తమ ప్లాంట్లను అప్‌గ్రేడ్ చేసుకుంటున్నారు. దీనివల్ల భారతీయ చిన్న పరిశ్రమలు గ్లోబల్ స్పేస్ మార్కెట్‌లో అడుగుపెట్టే అవకాశం దక్కుతుంది. ఖచ్చితమైన విడిభాగాలు, ప్రత్యేక మెటీరియల్స్ కోసం స్కైరూట్ ఇలాంటి భాగస్వాములపైనే ఆధారపడుతుంది. ఈ సహకారం వల్ల స్పేస్-టెక్ ద్వారా వచ్చే ఆర్థిక ప్రయోజనాలు అన్ని రంగాలకు అందుతాయి. ఇది భవిష్యత్తులో బలమైన పారిశ్రామిక పునాదికి దారితీస్తుంది. ప్రభుత్వం తీసుకొచ్చిన అనుకూల విధానాలు ఈ విజయానికి ప్రధాన కారణం. అంతరిక్ష రంగాన్ని ప్రైవేట్ సంస్థలకు అందుబాటులోకి తీసుకురావడం గేమ్ ఛేంజర్‌గా మారింది. వంటి సంస్థల ద్వారా స్టార్టప్‌లు ఇస్రో ప్లాట్‌ఫామ్‌లను వాడుకునే వీలు కలిగింది. ఈ సంస్కరణల వల్ల కంపెనీలు తమ హార్డ్‌వేర్‌ను సులభంగా టెస్ట్ చేసి ప్రయోగించగలుగుతున్నాయి. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల మధ్య ఉన్న ఈ సమన్వయం వేగవంతమైన వృద్ధికి బాటలు వేస్తోంది. కొత్త స్పేస్-టెక్ యూనికార్న్ భవిష్యత్తు ప్రాజెక్టులు ముందుచూపుతో ఆలోచిస్తున్న స్కైరూట్, త్వరలోనే విక్రమ్-1 రాకెట్‌ను ప్రయోగించేందుకు సిద్ధమవుతోంది. భారీ బరువున్న ఉపగ్రహాలను కక్ష్యలోకి తీసుకెళ్లేలా దీనిని డిజైన్ చేశారు. రాకెట్ తయారీని వేగవంతం చేసేందుకు ఈ స్టార్టప్ 3ఢ-ప్రింటెడ్ ఇంజిన్లను కూడా పరీక్షిస్తోంది. ఈ ఆవిష్కరణల వల్ల అంతరిక్ష ప్రయోగాల ఖర్చు గణనీయంగా తగ్గుతుందని భావిస్తున్నారు. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న శాటిలైట్ ఆపరేటర్లు స్కైరూట్‌ను ఒక నమ్మకమైన, చౌకైన భాగస్వామిగా చూస్తున్నారు. అగ్నికుల్ వంటి ఇతర భారతీయ స్పేస్ స్టార్టప్‌లు కూడా అద్భుతమైన పురోగతి సాధిస్తున్నాయి. అయితే, స్కైరూట్ సాధించిన యూనికార్న్ హోదా ఈ పరిశ్రమకు ఒక కొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేసింది. కంపెనీ ఎదుగుతున్న కొద్దీ కొత్త ఆవిష్కర్తలకు ఇది స్ఫూర్తినిస్తూనే ఉంటుంది. ఈ విజయం ఒక కొత్త శకానికి ఆరంభం మాత్రమే. భారత్ అంతరిక్షంలో వేస్తున్న అడుగులను ప్రపంచం ఇప్పుడు ఆసక్తిగా గమనిస్తోంది.

# ఫోన్ కొడితే చాలు మీ ఇంటి ముందుకు మినీ గ్యాస్ సిలిండర్!




కొత్త ఆర్థిక సంవత్సరం ఆరంభంలోనే సామాన్యుడికి గ్యాస్ ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. ఏప్రిల్ 1, 2026 నుంచి అమల్లోకి వచ్చేలా ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ఎల్‌పిజి సిలిండర్ల ధరలను భారీగా పెంచాయి. ముఖ్యంగా పేదలు, విద్యార్థులు ఎక్కువగా వాడే 5 కేజీల 'ఛోటు' సిలిండర్ ధర ఈసారి గణనీయంగా పెరగడం ఆందోళన కలిగిస్తోంది.ఎందుకు పెరిగాయి ఈ ధరలు ప్రస్తుతం మిడిల్ ఈస్ట్ ప్రాంతంలో (ముఖ్యంగా అమెరికా, ఇజ్రాయెల్ , ఇరాన్ మధ్య) నెలకొన్న ఉద్రిక్తతల వల్ల చమురు దిగుమతులు నిలిచిపోయాయి. హార్ముజ్ జలసంధి గుండా గ్యాస్ దిగుమతులు జరగకపోవడం వల్ల సరఫరాలో కొరత ఏర్పడింది. భారత్ దిగుమతి చేసుకునే ఎల్‌పిజిలో దాదాపు 88 శాతం ఈ మార్గం గుండానే వస్తుంది. ఈ కారణం చేతనే ధరలు పెంచాల్సి వచ్చిందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.పెరిగిన ధరల వివరాలు 2026 5 కేజీల ఛోటు సిలిండర్: దీనిపై ఏకంగా రూ. 51 పెరిగింది. గతంలో ఇది సుమారు రూ. 649 ఉండగా, ఇప్పుడు రూ. 700 మార్కును చేరుకుంది.19 కేజీల కమర్షియల్ సిలిండర్: దీని ధర రూ. 195.50 నుండి రూ. 218 వరకు పెరిగింది. కోల్‌కతాలో అత్యధికంగా రూ. 218 పెరగగా, ఢిల్లీలో రూ. 195.5 పెరిగింది.ఛోటు, అప్పు, మినీ గ్యాస్.. వీటి ప్రత్యేకత ఏంటిమనం ఇంట్లో వాడే 14.2 కేజీల సిలిండర్లలా కాకుండా, ఈ 5 కేజీల సిలిండర్ల కోసం ఎలాంటి అడ్రస్ ప్రూఫ్ అవసరం లేదు. కేవలం ఒక గుర్తింపు కార్డు ఉంటే చాలు. అందుకే బ్యాచిలర్స్, వలస కార్మికులు, విద్యార్థులు వీటిని ఎక్కువగా ఇష్టపడతారు.గ్యాస్ బుకింగ్ చేసుకోవడం ఎలావివిధ కంపెనీల 5 కేజీల సిలిండర్లను ఎలా పొందాలో ఇక్కడ చూడండి..ఇండియన్ ఆయిల్ : మీకు దగ్గరలోని ఇండేన్ డిస్ట్రిబ్యూటర్ లేదా వారి సేల్స్ పాయింట్స్ (కిరాణా స్టోర్స్, పెట్రోల్ బంకులు) వద్ద ఇది దొరుకుతుంది. అడ్రస్ ప్రూఫ్ అక్కర్లేదు, కేవలం ఐడీ కార్డు ఇస్తే చాలు.హెచ్‌పి గ్యాస్ : హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీలు, ఎంపిక చేసిన కిరాణా షాపులు , పెట్రోల్ బంకుల్లో 'అప్పు' గ్యాస్ అందుబాటులో ఉంటుంది. మొదటిసారి కొనేటప్పుడు సిలిండర్ , రెగ్యులేటర్ ధర కలిపి చెల్లించాలి, ఆ తర్వాత కేవలం గ్యాస్ రీఫిల్ ధర చెల్లిస్తే సరిపోతుంది.భారత్ గ్యాస్ : దీని కోసం మీరు ఇంటి నుంచే బుక్ చేసుకోవచ్చు. 'డయల్ ఏ భారత్ గ్యాస్ మినీ' సేవ ద్వారా టోల్ ఫ్రీ నంబర్ 1800 22 4344 కి కాల్ చేస్తే రెండు గంటల్లో ఇంటికి డెలివరీ ఇస్తారు. హైదరాబాద్‌తో సహా ప్రధాన నగరాల్లో ఈ సౌకర్యం ఉంది.ఏదేమైనా ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల వల్ల గ్యాస్ కొరత ఏర్పడటంతో, సామాన్యులు త్వరగా అందుబాటులో ఉండే ఈ మినీ సిలిండర్ల వైపు మొగ్గు చూపుతున్నారు. ధరలు పెరిగినప్పటికీ, వీటి లభ్యత సులభంగా ఉండటం కొంత ఊరటనిచ్చే అంశం.

# పాత రూల్స్‌కి గుడ్ బై చెబుతున్న గూగుల్

## మీ జీ మెయిల్‌కి వింత పేర్లు పెడితే మీ అకౌంట్ క్లోజ్..




గూగుల్ తన వినియోగదారుల కోసం ఒక విప్లవాత్మకమైన మార్పును తీసుకొచ్చింది. దశాబ్దాలుగా ఉన్న ఒక ప్రధాన సమస్యకు పరిష్కారం చూపుతూ.. ఇప్పుడు వినియోగదారులు తమ పాత జీమెయిల్ యూజర్‌నేమ్‌లను మార్చుకునే అవకాశాన్ని కల్పిస్తోంది. సాధారణంగా మనం చిన్నతనంలోనో లేదా సరదాకో పెట్టుకున్న వింతైన ఈమెయిల్ అడ్రస్‌లు, వయసు పెరిగే కొద్దీ వృత్తిపరమైన అవసరాలకు ఇబ్బందిగా మారుతుంటాయి. ఈ విషయాన్ని గుర్తించిన గూగుల్, గత ఏడాది కాలంగా కసరత్తు చేసి ఈ కొత్త ఫీచర్‌ను అందుబాటులోకి తెచ్చింది. ముఖ్యంగా అమెరికాలోని వినియోగదారులకు ఇది ఇప్పటికే అందుబాటులోకి రాగా, భవిష్యత్తులో అందరికీ వర్తించే అవకాశం ఉంది.ఈ కీలక అప్‌డేట్ గురించి ఆల్ఫాబెట్ సీఈఓ సుందర్ పిచాయ్ స్వయంగా సామాజిక మాధ్యమం ఎక్స్‌లో స్పందించారు. 2004లో జీమెయిల్ ప్రారంభమైనప్పుడు ఉన్న పరిస్థితులు వేరని, కానీ ఇప్పుడు మీ చిరునామా ఆ కాలానికే పరిమితం కావాల్సిన అవసరం లేదని ఆయన వ్యాఖ్యానించారు. పాత కాలపు వింత పేర్లతో ఉన్న ఈమెయిల్ ఐడిలను వదిలించుకుని, కొత్తగా అందుబాటులో ఉన్న గౌరవప్రదమైన పేర్లను ఎంచుకోవాలని ఆయన సూచించారు. అయితే ఇక్కడ విశేషం ఏమిటంటే.. మీరు పేరు మార్చుకున్నప్పటికీ మీ పాత యూజర్‌నేమ్ అలాగే ఉంటుంది. మీరు పాత, కొత్త పేర్లు రెండింటినీ ఉపయోగించి మీ ఖాతాలోకి లాగిన్ అయ్యే వెసులుబాటును గూగుల్ కల్పిస్తోంది.సాంకేతికంగా ఈ మార్పు ఎలా పనిచేస్తుందనే అంశాన్ని పరిశీలిస్తే.. ఇది యూజర్లకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. మీరు ఏస్త్రఘిఅశ్రీ.ఔశీఎ కు ముందు ఉండే భాగాన్ని మార్చుకున్నప్పటికీ, మీ ఖాతాలోని పాత మెయిల్‌లు, ఫోటోలు, డ్రైవ్ ఫైల్‌లు లేదా యూట్యూబ్ డేటా ఏమాత్రం ప్రభావితం కావు. అన్నీ మీ ఖాతాకే లింక్ అయి ఉంటాయి. మీ పాత ఈమెయిల్ అడ్రస్ ఆటోమేటిక్‌గా ప్రత్యామ్నాయ చిరునామాగా మారుతుంది. దీనివల్ల మీ పాత ఐడికి ఎవరైనా మెయిల్ పంపినా, అవి నేరుగా మీ కొత్త ఇన్‌బాక్స్‌కే వస్తాయి. అంటే మీరు ఎటువంటి ముఖ్యమైన సమాచారాన్ని కోల్పోయే ప్రమాదం ఉండదు.ఇరాన్ సంచలన నిర్ణయం.. మైక్రోసాఫ్ట్, గూగుల్, ఆపిల్, ఇంటెల్ కంపెనీలకు భారీ షాక్.. ఇరాన్ సంచలన నిర్ణయం.. మైక్రోసాఫ్ట్, గూగుల్, ఆపిల్, ఇంటెల్ కంపెనీలకు భారీ షాక్..అయితే ఈ ఫీచర్‌ను ఉపయోగించుకోవడానికి గూగుల్ కొన్ని పరిమితులను కూడా విధించింది. వినియోగదారులు ప్రతి 12 నెలలకు ఒకసారి మాత్రమే తమ ఈమెయిల్ చిరునామాను మార్చుకునే అవకాశం ఉంటుంది. అలాగే ఒక ఖాతాకు సంబంధించి మొత్తం మీద గరిష్టంగా మూడు సార్లు మాత్రమే ఈ మార్పు చేయడానికి అనుమతిస్తారు. ఒకవేళ ఎప్పుడైనా మీకు కొత్త పేరు నచ్చకపోయినా లేదా అవసరం లేదనుకున్నా, తిరిగి పాత ఈమెయిల్ చిరునామాకు మారే అవకాశం కూడా ఉంటుంది. మీరు ఎంచుకునే కొత్త పేరు ఇదివరకు ఎవరూ వాడి ఉండకూడదనే నిబంధన యధావిధిగా వర్తిస్తుంది.మీ జీమెయిల్ ఐడిని మార్చుకోవడానికి మీ ఖాతా సెట్టింగ్స్‌లోకి వెళ్లి, 'వ్యక్తిగత సమాచారం' విభాగంలో మార్పులు చేసుకోవచ్చు. అక్కడ ఈమెయిల్ ఆప్షన్‌ను ఎంచుకున్నప్పుడు మీ ఖాతా ఈ మార్పుకు అర్హత కలిగి ఉంటే, 'గూగుల్ ఖాతా ఈమెయిల్ మార్చండి' అనే ఎంపిక కనిపిస్తుంది. భద్రతా పరంగా ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండటానికి, ఈ ప్రక్రియ ప్రారంభించే ముందు మీ డేటాను బ్యాకప్ చేసుకోవాలని గూగుల్ సూచిస్తోంది. మొత్తానికి, ఈ అప్‌డేట్ లక్షలాది మంది వినియోగదారులకు తమ డిజిటల్ గుర్తింపును మరింత వృత్తిపరంగా మార్చుకోవడానికి గొప్ప అవకాశాన్ని కల్పిస్తోంది.

# హైదరాబాద్‌లో 'హైడ్రా' కొరడా.. రూ.100 కోట్ల ప్రభుత్వ భూమికి విముక్తి



హైదరాబాద్‌లో ప్రభుత్వ భూముల పరిరక్షణకు ఏర్పాటు చేసిన 'హైడ్రా' మరో భారీ ఆపరేషన్ చేపట్టింది. రాజేంద్రనగర్ మండలం శాస్త్రిపురంలో ఆటస్థలం కోసం కేటాయించిన ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన ఐదు భవనాలను ఇవాళ కూల్చివేసింది. భారీ భద్రత నడుమ ఈ కూల్చివేత ప్రక్రియను పూర్తిచేశారు. స్వాధీనం చేసుకున్న ఈ భూమి విలువ సుమారు రూ.100 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.వివరాల్లోకి వెళితే... హుడా (హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) ఆమోదించిన 188 ఎకరాల లేఅవుట్‌లో 6,500 చదరపు గజాల స్థలాన్ని ఆటస్థలం కోసం కేటాయించారు. అయితే, కొందరు వ్యక్తులు ఈ భూమిని కబ్జా చేసి, నకిలీ నోటరీ పత్రాలతో ఇతరులకు ప్లాట్లుగా విక్రయించారు. ఈ స్థలంలో నిర్మాణంలో ఉన్న ఐదు +3 భవనాలతో పాటు మరో రెండు చిన్న నిర్మాణాలను కూడా హైడ్రా బృందాలు నేలమట్టం చేశాయి. అయితే, మరో రెండు భవనాల్లో కొన్ని కుటుంబాలు నివసిస్తుండటంతో మానవతా దృక్పథంతో వాటిని కూల్చివేయలేదు.చెరువులు, పార్కులు, ప్రభుత్వ భూములను కాపాడేందుకు 2024లో తెలంగాణ ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేసింది. ఇప్పటివరకు రూ.60,000 కోట్ల విలువైన 1,045 ఎకరాల ప్రభుత్వ భూములు, జలవనరులను తిరిగి స్వాధీనం చేసుకున్నామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. గతేడాది అక్టోబర్‌లో బంజారాహిల్స్‌లో రూ.750 కోట్ల విలువైన ఐదెకరాల ప్రభుత్వ భూమిని కూడా హైడ్రా స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే.

# ఒరాకిల్ లేఆఫ్స్ ఒక్క రోజే 30 వేల మంది ఇంటికి! అసలు కారణం ఇదే!




ప్రపంచ ఐటీ రంగంలో మరోసారి లేఆఫ్స్ భయం మొదలైంది. ప్రముఖ టెక్ దిగ్గజం 'ఒరాకిల్' ఏకంగా 30,000 మంది ఉద్యోగులను తొలగిస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. ఇందులో అత్యంత ఆందోళనకరమైన విషయం ఏమిటంటే.. సుమారు 12,000 మంది భారతీయ ఉద్యోగులు ఈ లేఆఫ్స్‌లో తమ ఉద్యోగాలను కోల్పోయారు. అమెరికాలోని ఆస్టిన్ ప్రధాన కేంద్రంగా పనిచేసే ఈ సంస్థ, ఖర్చులను తగ్గించుకోవడంలో భాగంగా ఈ భారీ తొలగింపులకు శ్రీకారం చుట్టింది.ఒక్క ఈమెయిల్‌తో ముగిసిన ప్రస్థానం మంగళవారం ఉదయం నిద్రలేవగానే చాలామంది ఉద్యోగులకు ఒరాకిల్ నుండి ఒక మెయిల్ వచ్చింది. "సంస్థ అవసరాల దృష్ట్యా మీ రోల్‌ను తొలగిస్తున్నాం.. ఈరోజే మీ చివరి పనిదినం" అంటూ వచ్చిన ఆ మెయిల్ చూసి ఉద్యోగులు షాక్‌కు గురయ్యారు. కనీసం ముందస్తు సమాచారం కూడా లేకుండా ఇలా సడన్‌గా తీసేయడంపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఉద్యోగుల కంప్యూటర్ యాక్సెస్, ఈమెయిల్ , ఫైల్స్ వెంటనే డియాక్టివేట్ చేస్తామని కూడా సంస్థ స్పష్టం చేసింది.సెవరెన్స్ ప్యాకేజీ వివరాలుఉద్యోగం కోల్పోయిన వారికి ఇచ్చే సెవరెన్స్ ప్యాకేజీ విషయంలో ఒరాకిల్ ఇతర టెక్ కంపెనీల కంటే వెనుకబడి ఉందనే విమర్శలు వినిపిస్తున్నాయి.అమెరికాలోని ఉద్యోగులకు 4 వారాల బేసిక్ శాలరీతో పాటు, పనిచేసిన ప్రతి ఏడాదికి ఒక వారం చొప్పున అదనపు జీతం ఇస్తున్నారు. ఇది గరిష్టంగా 26 వారాల వరకు ఉంటుంది.అయితే, గతంలో మెటా 16 వారాల జీతంతో పాటు 6 నెలల హెల్త్ ఇన్సూరెన్స్ ఇచ్చింది.జాక్ డోర్సీకి చెందిన బ్లాక్ సంస్థ ఏకంగా 20 వారాల జీతం , 5,000 డాలర్ల స్టైపెండ్ ఇచ్చి ఆదుకుంది. వాటితో పోలిస్తే ఒరాకిల్ ఇస్తున్న ప్యాకేజీ చాలా తక్కువని నిపుణులు అంటున్నారు.భారత్‌పై ప్రభావం , భవిష్యత్తుభారత్‌లో ఒరాకిల్‌కు పెద్ద ఎత్తున కార్యకలాపాలు ఉన్నాయి. ఇప్పుడు 12,000 మందిని తీసేయడం వల్ల ఇక్కడి ఐటీ మార్కెట్‌పై తీవ్ర ప్రభావం పడనుంది. అంతేకాకుండా, వచ్చే నెలలో మరో రౌండ్ లేఆఫ్స్ ఉండవచ్చని కంపెనీ హెచ్‌ఆర్ వర్గాల సమాచారం. అంటే మరికొంత మంది ఉద్యోగుల తలరాతలు ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారాయి.టెక్ రంగంలో లేఆఫ్స్ అనేవి ఇప్పుడు సర్వసాధారణం అయిపోయినప్పటికీ, ఒరాకిల్ వంటి పెద్ద సంస్థ ఇంత భారీ స్థాయిలో ఉద్యోగులను తీసేయడం అందరినీ ఆందోళనకు గురిచేస్తోంది. ఉద్యోగులు తమ నైపుణ్యాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవడం , ఆర్థికంగా ముందే సిద్ధపడటం ఇప్పుడు చాలా అవసరం.

# ఆడి, ఫెరారీలనే వెనక్కి నెట్టి.. ప్రపంచంలో మూడో శక్తిమంతమైన బ్రాండ్‌గా రాయల్ ఎన్‌ఫీల్డ్!



భారత మోటార్ సైకిల్ తయారీ దిగ్గజం రాయల్ ఎన్‌ఫీల్డ్ అంతర్జాతీయంగా మరో అరుదైన ఘనత సాధించింది. ప్రపంచం లోనే మూడో అత్యంత శక్తిమంతమైన ఆటోమోటివ్ బ్రాండ్‌గా నిలిచి, టయోటా మరియు బీఎండబ్ల్యూ తర్వాత స్థానాన్ని కైవసం చేసుకుంది. బ్రాండ్ ఫైనాన్స్ విడుదల చేసిన "ఆటోమోటివ్ ఇండస్ట్రీ 2026" నివేదిక ఈ విషయాన్ని వెల్లడించింది. ఈ క్రమంలో ఆడి (4వ స్థానం), ఫెరారీ (7వ స్థానం) వంటి గ్లోబల్ దిగ్గజాలను రాయల్ ఎన్‌ఫీల్డ్ వెనక్కి నెట్టడం విశేషం.ఈ నివేదిక ప్రకారం రాయల్ ఎన్‌ఫీల్డ్ బ్రాండ్ స్ట్రెంగ్త్ ఇండెక్స్ (బీఎస్ఐ)లో 100కి 88.9 స్కోర్‌తో పాటు "ూూూ" రేటింగ్ పొందింది. అంతేగాక కంపెనీ బ్రాండ్ విలువ గత ఏడాదితో పోలిస్తే 30 శాతం పెరిగి 1.2 బిలియన్ డాలర్లకు చేరినట్టు నివేదిక పేర్కొంది. ఒకప్పుడు కేవలం రెట్రో బైక్‌ల తయారీదారుగా గుర్తింపు పొందిన ఈ సంస్థ, ఇప్పుడు గ్లోబల్ మార్కెట్‌లో తన ప్రభావాన్ని చాటుతోందని ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.రాయల్ ఎన్‌ఫీల్డ్ అంతర్జాతీయంగా వేగంగా విస్తరించడం ఈ వృద్ధికి ప్రధాన కారణంగా నిలుస్తోంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 80కి పైగా దేశాల్లో కార్యకలాపాలు సాగిస్తున్న ఈ సంస్థ, 3,200కు పైగా రిటైల్ అవుట్‌లెట్లను నిర్వహిస్తోంది. దీనికి తోడు ఏడు అంతర్జాతీయ సీకేడీ (సీకేడీ) అసెంబ్లీ ప్లాంట్లను ఏర్పాటు చేసి కీలక మార్కెట్లలో తన ఉనికిని బలోపేతం చేసుకుంది. యూరప్, దక్షిణ అమెరికా, ఆగ్నేయాసియా, ఆస్ట్రేలియా వంటి ప్రాంతాల్లో తమ ఉత్పత్తులకు బలమైన డిమాండ్ ఉందని కంపెనీ తెలిపింది.క్లాసిక్ స్టైలింగ్‌తో కూడిన సరళమైన ఇంజినీరింగ్ అనే తన కోర్ ఐడెంటిటీకి కట్టుబడి ఉండటమే రాయల్ ఎన్‌ఫీల్డ్ విజయం వెనుక ఉన్న మరో ముఖ్య కారణం. హంటర్ 350, సూపర్ మీటియోర్ 650 వంటి మోడళ్లు ప్రత్యేకమైన డిజైన్, సింపుల్ రైడింగ్ అనుభూతిని కోరుకునే వారిని ఆకట్టుకుంటున్నాయి. అదే సమయంలో, ఆధునికీకరించిన హిమాలయన్ 450 అడ్వెంచర్ విభాగంలో బ్రాండ్ అప్పీల్‌ను మరింత పెంచింది.ఈ జాబితాలో రాయల్ ఎన్‌ఫీల్డ్‌తో పాటు ఇతర భారతీయ ఆటో బ్రాండ్లు కూడా సత్తా చాటాయి. టాటా మోటార్స్ ఐదో స్థానంలో నిలవగా, మహీంద్రా 25వ, మారుతీ సుజుకి 34వ స్థానంలో ఉన్నాయి. ఇది భారత ఆటోమోటివ్ పరిశ్రమ ఎదుగుదలకు నిదర్శనంగా నిలుస్తోంది.

# ఇరాన్ యుద్ధానికి ముగింపు పలకనున్న ట్రంప్

## డెడ్ లైన్ ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు!



ప్రపంచ దేశాలను వణికిస్తున్న ఇరాన్ యుద్ధం త్వరలోనే ముగియనుందా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజా వ్యాఖ్యలు చూస్తుంటే అవుననే అనిపిస్తోంది. ఫిబ్రవరి 28న మొదలైన ఈ యుద్ధం వల్ల మధ్యప్రాచ్యంలో తీవ్ర అస్థిరత ఏర్పడింది. అయితే వైట్ హౌస్ వేదికగా ట్రంప్ చేసిన ప్రకటన ఇప్పుడు అంతర్జాతీయ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.రెండు వారాల్లో సైన్యం వెనక్కిఇరాన్‌లో అమెరికా సైనిక కార్యకలాపాలు కేవలం కొన్ని వారాల్లోనే ముగియవచ్చని ట్రంప్ సూచించారు. "మేము చాలా త్వరగా ఇరాన్ నుండి బయటకు వస్తున్నాం.. బహుశా రెండు లేదా మూడు వారాల్లో ఇది జరగవచ్చు" అని ఆయన పేర్కొన్నారు. ఇరాన్‌తో ఎలాంటి అధికారిక ఒప్పందం కుదరకపోయినా, తమ లక్ష్యం నెరవేరిందని భావిస్తే వెనక్కి తగ్గడానికి అమెరికా సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది.ఒప్పందం అక్కర్లేదు.. లక్ష్యమే ముఖ్యం!సాధారణంగా యుద్ధాలు ముగియాలంటే దేశాల మధ్య శాంతి ఒప్పందాలు జరుగుతాయి. కానీ ట్రంప్ శైలి భిన్నంగా ఉంది. "వారు నాతో డీల్ చేసుకోవాల్సిన అవసరం లేదు. ఇరాన్ అణు సామర్థ్యం పూర్తిగా దెబ్బతిని, వారు రాతి యుగంలోకి వెళ్లారని మేము భావిస్తే.. వెంటనే మేము అక్కడి నుండి వచ్చేస్తాం" అని ఆయన స్పష్టం చేశారు. అంటే చర్చల కంటే సైనికపరంగా ఇరాన్‌ను బలహీనపరచడమే అమెరికా ప్రాధాన్యతగా కనిపిస్తోంది.చమురు ధరలపై ప్రభావం ఇరాన్ యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా చమురు , గ్యాస్ ధరలు ఆకాశాన్ని తాకాయి. ముఖ్యంగా హార్ముజ్ జలసంధి మూతపడటంతో సరఫరా నిలిచిపోయింది. అమెరికా సైన్యం వెనక్కి తగ్గితే, చమురు సరఫరా పునరుద్ధరించబడి ధరలు తగ్గే అవకాశం ఉందని ట్రంప్ ఆశాభావం వ్యక్తం చేశారు. "మేము బయటకు రాగానే అంతా సర్దుకుంటుంది, ధరలు పడిపోతాయి" అని ఆయన వ్యాఖ్యానించారు.కొనసాగుతున్న ఉద్రిక్తతలుఒకవైపు ట్రంప్ ఉపసంహరణ గురించి మాట్లాడుతుంటే, మరోవైపు యుద్ధం ఇంకా తీవ్రంగానే సాగుతోంది. బుధవారం కూడా టెహ్రాన్‌లో పేలుళ్లు సంభవించాయి. కువైట్ విమానాశ్రయంపై డ్రోన్ దాడి జరిగింది. అలాగే, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు మాత్రం యుద్ధం ఇంకా ముగియలేదని, ఇరాన్ పాలనను అణచివేసే వరకు పోరాటం కొనసాగుతుందని తెగేసి చెప్పారు.ట్రంప్ ప్రకటించిన ఈ టైమ్‌లైన్ నిజమైతే, అది ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు , సామాన్యులకు పెద్ద ఉపశమనం కలిగిస్తుంది. ముఖ్యంగా గ్యాస్ బుకింగ్ ధరలు, స్టాక్ మార్కెట్ హెచ్చుతగ్గులు ఈ పరిణామాలపైనే ఆధారపడి ఉన్నాయి. రాబోయే రెండు వారాలు ఇరాన్ యుద్ధం విషయంలో అత్యంత కీలకం కానున్నాయి.




# చరిత్రను ప్రశ్నిస్తున్న సంజయ్ దత్.. 'ఆఖ్రీ సవాల్' ట్రైలర్ విడుదల!

బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ ప్రధాన పాత్రలో నటించిన 'ఆఖ్రీ సవాల్' మూవీ ట్రైలర్ తాజాగా విడుదలైంది. నేషనల్ అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ అభిజీత్ మోహన్ వారంగ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం, భారతదేశ చరిత్రలోని వివాదాస్పదా అంశాలపై రాబోతున్నట్లు తెలుస్తుంది. ఈ ట్రైలర్ చూస్తుంటే.. మహాత్మా గాంధీ హత్య వెనుక ఆరోపణలు, బాబ్రీ మసీదు కూల్చివేత, మరియు దేశంలో విధించిన ఎమర్జెన్సీ వంటి కీలక చారిత్రక ఘట్టాలను ఈ సినిమాలో ప్రశ్నించినట్లు ట్రైలర్ ద్వారా తెలుస్తోంది. ప్రొఫెసర్ గోపాల్ నద్కర్ణిగా సంజయ్ దత్ చాలా గంభీరమైన పాత్రలో కనిపించబోతున్నాడు. ఈ చిత్రంలో అమిత్ సాధ్, సమీరా రెడ్డి, నీతూ చంద్ర మరియు త్రిధా చౌదరి కీలక పాత్రల్లో నటించారు. చాలా కాలం తర్వాత సమీరా రెడ్డి ఈ సినిమాతో వెండితెరకు రీ-ఎంట్రీ ఇస్తుండటం విశేషం. అంతేకాకుండా, ఈ సినిమా వినికిడి లోపం ఉన్న వారి కోసం 'ఇండియన్ సైన్ లాంగ్వేజ్' సపోర్ట్‌తో విడుదల కాబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ చిత్రం మే 15న గ్రాండ్‌గా విడుదల కాబోతుంది.

# తమన్ షేర్ చేసిన తారక్ లుక్ వైరల్.. 'డ్రాగన్' కోసమేనా ఈ మాస్ అవతార్?



టాలీవుడ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ అభిమానుల్లో ప్రస్తుతం ఒక ఫోటో భారీ చర్చకు దారితీసింది. ప్రముఖ సంగీత దర్శకుడు థమన్ తాజాగా తన సామాజిక మాధ్యమ ఖాతాలో పంచుకున్న తారక్ ఫోటో ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. బ్లాక్ అండ్ వైట్‌లో కనిపించిన ఈ స్టైలిష్ చిత్రం అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఈ ఫోటోలో తారక్ మరింత సన్నగా, స్టైలిష్‌గా కనిపించడం ప్రత్యేక ఆకర్షణగా మారింది. తడి జుట్టు , ప్రత్యేకమైన గడ్డం , నోట్లో టూత్‌పిక్‌తో కనిపించిన తారక్ అవతార్ అభిమానుల్లో భారీ క్రేజ్ తీసుకొచ్చింది. ఇది మాస్ లుక్‌కు కొత్త నిర్వచనం, తారక్ స్టైల్ మరో స్థాయిలో ఉంది అంటూ అభిమానులు సోషల్ మీడియాలో ట్రెండ్ చేస్తున్నారు. అంతేకాకుండా ప్రస్తుతం దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న భారీ యాక్షన్ చిత్రం 'డ్రాగన్'లోని లుక్ ఇదేనంటూ ఫ్యాన్స్ మధ్య చర్చ మొదలైంది. అయితే ఈ ఫోటో నిజంగా ఆ సినిమా లుక్‌కే సంబంధించినదా? లేదా అనేది ఇంకా అధికారికంగా వెల్లడికాలేదు. అయినప్పటికీ అభిమానులు మాత్రం ఇదే తారక్ కొత్త అవతార్ అంటూ సోషల్ మీడియాలో సందడి చేస్తున్నారు. ఈ ఫోటోను పంచుకున్న తమన్‌కు అభిమానులు ప్రత్యేకంగా ధన్యవాదాలు చెబుతున్నారు. దీంతో మరోసారి తారక్-తమన్ బాండింగ్ టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. వీరిద్దరి కాంబినేషన్‌కు ఇండస్ట్రీలో ప్రత్యేక గుర్తింపు ఉంది. గతంలో బాద్ షా, రామయ్య వస్తావయ్యా, రభస, టెంపర్, అరవింద సమేత వంటి చిత్రాలకు తమన్ సంగీతం అందించారు. ముఖ్యంగా తారక్ మాస్ ఇమేజ్‌కు తగ్గట్టుగా సంగీతాన్ని అందించడంలో తమన్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ చిత్రాల పాటలు, నేపథ్య సంగీతం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తమన్ కూడా పలు సందర్భాల్లో తారక్‌పై తన అభిమానాన్ని బహిరంగంగా వ్యక్తం చేశారు. తారక్‌ను "అన్న" అని సంబోధిస్తూ ఆయనపై ఉన్న గౌరవాన్ని వెల్లడించారు. నటుడిగానే కాకుండా వ్యక్తిగతంగా కూడా తారక్ ఎంతో గొప్ప మనసున్న వ్యక్తి అని పలుమార్లు పేర్కొన్నారు. ప్రత్యేకంగా అరవింద సమేత సినిమా సమయంలో జరిగిన సంఘటనను తమన్ తరచూ గుర్తుచేసుకుంటుంటారు. తండ్రి నందమూరి హరికృష్ణ మరణించిన తర్వాత కూడా షూటింగ్‌కు హాజరై తన వృత్తి పట్ల చూపిన నిబద్ధత తనను ఎంతో కదిలించిందని ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు.

# నా ఎక్స్ బాయ్ ఫ్రెండ్స్ అందరిని చచ్చేంతవరకు లవ్ చేస్తూనే ఉంటా




యాంకర్ విష్ణుప్రియ ఇటీవల ఇన్‌స్టాగ్రామ్ సబ్‌స్క్రిప్షన్ పెట్టి ఎక్స్ క్లూజివ్ కంటెంట్ అందిస్తా అంటూ తెగ హడావిడి చేసింది. దాంతో వార్తల్లో నిలిచింది. కాగా గతంలో విష్ణుప్రియ ఇచ్చిన ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత, వృత్తి జీవితానికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకుంది. యాంకర్ విష్ణుప్రియ ఇటీవల ఇన్‌స్టాగ్రామ్ సబ్‌స్క్రిప్షన్ పెట్టి ఎక్స్ క్లూజివ్ కంటెంట్ అందిస్తా అంటూ తెగ హడావిడి చేసింది. దాంతో వార్తల్లో నిలిచింది. కాగా గతంలో విష్ణుప్రియ ఇచ్చిన ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత, వృత్తి జీవితానికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను అభిమానులతో పంచుకుంది. తన జీవితంలో సీక్రెట్స్ కు ప్రాధాన్యత ఇస్తానని, కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తూనే ఆధ్యాత్మిక విషయాలపై దృష్టి సారిస్తానని తెలిపింది. మాజీ ప్రియులతో సంబంధాలపై విష్ణుప్రియ ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. బ్రేకప్ అయిన తర్వాత కూడా తన మాజీ బాయ్ ఫ్రెండ్స్ తో కాంటాక్ట్ లోనే ఉన్నానని, వారిని చనిపోయే వరకు ప్రేమిస్తూనే ఉంటానని తెలిపారు. ఒకరితో బంధం తెగిపోయినంత మాత్రాన ద్వేషించాల్సిన అవసరం లేదని విష్ణుప్రియ తెలిపింది. బిగ్ బాస్ షో గురించి అడిగినప్పుడు, తెలుగు బిగ్ బాస్‌కు వెళ్లడానికి తాను సిద్ధంగా లేనని, అయితే హిందీ బిగ్ బాస్ అయితే కోట్లు సంపాదించవచ్చు కాబట్టి వెళ్లవచ్చని సరదాగా తెలిపింది. కానీ ఆమె ఆతర్వాత బిగ్ బాస్ షోలో పాల్గొంది. మొదట్లో బిగ్ బాస్ ఇష్టం లేకపోయినప్పటికీ, ఇప్పుడు అది మానసికంగా సవాలు చేసే షో అని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. తన మొట్టమొదటి ముద్దు 17 ఏళ్ల వయసులో కెమెరా ముందు జరిగిందని విష్ణుప్రియ తెలిపింది. సహనటులతో పనిచేస్తున్నప్పుడు ఎప్పుడూ అలాంటి భావనలు కలగలేదని తెలిపింది. క్రీడలతో తనకున్న బలమైన అనుబంధాన్ని విష్ణుప్రియ పంచుకున్నారు. చిన్నప్పటి నుంచి తాను క్రీడాకారిణిని అని, జాతీయ స్థాయి డిస్క్ త్రో క్రీడలకు ఎంపికైనా తల్లి అనుమతించలేదని తెలిపారు. జిల్లా స్థాయి, సౌత్ జోనల్ స్థాయిలో గోల్డ్ మెడలిస్ట్ అనితెలిపింది. క్రీడలు నేర్చుకోవడం వల్ల మెదడుకు కొత్త న్యూరాన్లు ఉత్పత్తి అవుతాయని, అది మెదడును యవ్వనంగా ఉంచుతుందని సైన్స్ పరంగా తెలిపింది. తన కెరీర్‌లో తాను చేసిన పనిపట్ల ఎప్పుడూ సంతృప్తి చెందలేదని, తన విజయం కేవలం అదృష్టం వల్లే అని భావిస్తానని విష్ణుప్రియ తెలిపింది. దర్శకుడు సుకుమార్ నుంచి పుష్ప పాట తర్వాత పొందిన ప్రశంసలు తనకెంతో ప్రత్యేకమని, ఆయన తన పనిని గమనిస్తున్నారని తెలిసి ఆశ్చర్యపోయానని అన్నారు. అఖిల్ అక్కినేని అంటే తనకు పిచ్చి అని, ఆయనతో కలిసి కనీసం ఒక స్పెషల్ సాంగ్ అయినా చేయాలని తన కోరికను వ్యక్తం చేశారు. శ్రీముఖి గురించి మాట్లాడుతూ, ఆమె పట్ల తనకెప్పుడూ ప్రేమనే ఉంటుందని, ఆమె అబ్బాయి అయి ఉంటే పెళ్లి చేసుకునేదాన్ని అని అన్నారు. పరిశ్రమలో పోటీని తాను నమ్మనని, ప్రతి వ్యక్తి ఒక ప్రత్యేకమైన పుష్పం లాంటివాడని, ఎవరితోనూ ఎవరినీ పోల్చలేమని చెప్పింది. నెగటివ్ కామెంట్స్ తనను బాధించవని, కానీ మార్ఫింగ్ వీడియోలు మాత్రం చాలా ఆందోళన కలిగించాయని విష్ణుప్రియ తెలిపింది.

# నా ఫేవరెట్ హీరో ఆయనే.. అందులో దాపరికాలు లేవ్..




నటుడు అజయ్ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో తన సినీ ప్రస్థానం, అభిమాన నటులు, ప్రస్తుత పరిశ్రమ వాతావరణం, అలాగే తన భవిష్యత్ లక్ష్యాల గురించి వివరంగా మాట్లాడారు. ఈ సంభాషణలో అజయ్ తన వ్యక్తిగత, వృత్తిపరమైన దృక్కోణాలను వెల్లడించారు. తెలుగు సినీ పరిశ్రమలోకి కొత్త తరం దర్శకులు అడుగుపెట్టడంపై అజయ్ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. వివేక్ ఆత్రేయ, రితేష్ రానా, ఎస్. జైన్, స్వాని, సాయి మార్తాండ్, జగదీష్ వంటి సుమారు ఏడెనిమిది మంది కొత్త డైరెక్టర్లు ఉన్నారని, వారే పరిశ్రమ భవిష్యత్ అని పేర్కొన్నారు. ఈ యువ దర్శకులు తన చిన్నతనంలో తాను నటించిన సినిమాలు చూసి పెరిగినవారని, వారు ఇప్పుడు దర్శకులుగా మారడాన్ని చూస్తుంటే, తాను పరిశ్రమలో ఒక సీనియర్‌గా అనిపిస్తుందని సరదాగా పంచుకున్నారు. అజయ్ తన అభిమాన హీరో గురించి మాట్లాడుతూ, నందమూరి బాలకృష్ణ తన అత్యంత ఇష్టమైన నటుడు అని వెల్లడించారు. చిన్నతనంలో కృష్ణ , ఆ తరువాత చిరంజీవి తన అభిమాన నటులుగా ఉన్నప్పటికీ, తాను పరిశ్రమలోకి వచ్చాక బాలకృష్ణ గారు తన అభిమానాన్ని చూరగొన్నారని తెలిపారు.



## బాక్సాఫీస్ వద్ద 'ధురంధర్ 2' సునామీ.. 50 రోజుల్లో సృష్టించిన రికార్డులు ఇవే!

రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో, ఆదిత్య ధర్ దర్శకత్వంలో వచ్చిన 'ధురంధర్ 2: ది రివెంజ్' బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ చిత్రం విజయవంతంగా 50 రోజులు పూర్తి చేసుకుని భారతీయ సినిమా చరిత్రలో కళ్లు చెదిరే రికార్డులను నెలకొల్పింది. మార్చి 19న విడుదలైన ఈ స్పై థ్రిల్లర్, ఏడు వారాలు గడిచినా ఇంకా థియేటర్లలో బలంగా కొనసాగుతోంది. అయితే ఈ సినిమా ఇప్పటివరకు రూ.1791 కోట్ల వసూళ్లను సాధించడంతో పాటు పలు రికార్డులను నమోదు చేసింది. అయితే ఆ రికార్డులు ఏంటి అనేది చూసుకుంటే. బాహుబలి 2 రికార్డ్ బ్రేక్: ప్రపంచవ్యాప్తంగా అత్యధిక వసూళ్లు సాధించిన భారతీయ సినిమాల జాబితాలో 'బాహుబలి 2స (రూ.1,788 కోట్లు) రికార్డును అధిగమించి, 'దంగల్' తర్వాత రెండవ స్థానాన్ని కైవసం చేసుకుంది. రూ. 1000 కోట్ల క్లబ్: భారతదేశంలో రూ.1,000 కోట్ల నెట్ కలెక్షన్ సాధించిన తొలి హిందీ సినిమాగా ధురంధర్ 2 చరిత్ర సృష్టించింది. అలాగే కేవలం 6 రోజుల్లోనే రూ.500 కోట్లు, మొదటి వారంలోనే రూ.1,000 కోట్ల వరల్డ్‌వైడ్ గ్రాస్‌ను అందుకున్న ఏకైక హిందీ చిత్రంగా రికార్డును నెలకొల్పింది. ఆదిత్య ధర్ అద్భుతమైన టేకింగ్, రణ్‌వీర్ సింగ్ పవర్‌ఫుల్ యాక్షన్, మరియు సంజయ్ దత్, అర్జున్ రాంపాల్ వంటి స్టార్ కాస్ట్ ఈ సినిమా విజయానికి ప్రధాన కారణంగా నిలిచాయి.

# హ్యాబిటాట్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు ఎంపికైన తెలుగు చిత్రం '23'




ప్రముఖ టాలీవుడ్ దర్శకుడు రాజ్ రాచకొండ తెరకెక్కించిన సామాజిక చిత్రం 23 మరో అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకుంది. న్యూఢిల్లీలోని ఇండియా హ్యాబిటాట్ సెంటర్‌లో జరగనున్న ప్రతిష్టాత్మక 'హ్యాబిటాట్ ఫిల్మ్ ఫెస్టివల్ 2026'కు ఈ చిత్రం అధికారికంగా ఎంపికైంది. గతంలో 'మల్లేశం', '8 ఏఎం మెట్రో' వంటి సామజిక చిత్రాలను రూపొందించిన రాజ్ రాచకొండ, ఈసారి వాస్తవ సంఘటనల ఆధారంగా ఒక బలమైన కథతో ప్రేక్షకులను పలకరించనున్నారు. ముఖ్యంగా 1991 చుండూరు ఊచకోత, 1993 చిలకలూరిపేట బస్సు దహనం మరియు 1997 జూబ్లీహిల్స్ బాంబు పేలుళ్ల వంటి యదార్థ సంఘటనల సమాహారంగా ఈ సినిమా రూపొందింది. సామాజిక అశాంతి, కుల వివక్ష మరియు న్యాయ వ్యవస్థలోని లోపాలను చర్చిస్తూనే, ఒక సున్నితమైన ప్రేమకథను ఇందులో చూపించారు. ఇప్పటికే ఈ చిత్రం ప్రతిష్టాత్మక 'గద్దర్ స్పెషల్ జ్యూరీ అవార్డు'ను కైవసం చేసుకుని విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఈ చిత్రంలో తేజ, తన్మయి, పావన్ రమేష్ మరియు ఝాన్సీ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ సినిమా స్క్రీనింగ్ మే 22, 2026న సాయంత్రం 4:00 గంటలకు న్యూఢిల్లీలోని స్టెయిన్ ఆడిటోరియంలో జరగనుంది. ఈ ప్రదర్శనకు ప్రవేశం ఉచితం అయినప్పటికీ, ఆసక్తి గల వారు ఇండియా హ్యాబిటాట్ సెంటర్ అధికారిక వెబ్‌సైట్ ద్వారా ముందస్తు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుందని చిత్రబృందం తెలిపింది.

PUBLISHED AND OWNER BY LINGALA NARENDER Published at 10-1-1-/A, THRIMURTHY COLONY,PRIYADARSHINI PARK BESIDE,SAROOR NAGAR,RANGAREDDY District TELANGANA - 500035. Printed at SMILYSONLINE 6-7-48,VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District,TELANGANA - 500070. EDITOR LINGALA NARENDER RNI NO. : TGTEL/25/A0357 ,CELL : 9010880040